# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..


విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 234 మంగళవారం 5 మార్చి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే
# అత్యధిక ఎంపీ స్థానాలు



- వెలువడిన ఇండియా టీవీ-సీఎన్‌ఎక్స్ ఒపీనియన్ పోల్
- బీజేపీ-5, బీఆర్ఎస్-2 స్థానాలు గెలుస్తాయని అంచనా
- ఎంఐఎం పార్టీ ఒక సీటు దక్కించుకుంటుందని విశ్లేషణ
- కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, సికింద్రాబాద్‌లలో బీజేపీ గెలుస్తుందని చెప్పిన ఇండియా టీవీ-సీఎన్‌ఎక్స్ ఒపీనియన్ పోల్

# ఆ టెక్నాలజీతో జాగ్రత్త!

- మంత్రులను హెచ్చరించిన మోదీ
- 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు వివాదాలకు దూరంగా ఉండాలి
- డీప్‌ఫేక్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రధాని
- ఏదైనా ప్రకటనలు చేసే ముందు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- డీప్‌ఫేక్ టెక్నాలజీతో ప్రత్యర్థులు ఎంత దారుణానికైనా ఒడిగడతారని మోదీ వెల్లడి



# ఓల్డ్ సిటీలో మెట్రో రెండో దశ పనులకు శంకుస్థాపన

- ఫలక్‌నుమా నుంచి శాలిబండ, చార్మినార్, సాలార్జంగ్ మ్యూజియం మీదుగా ఎంజీబీఎస్ వరకు మార్గం
- ఫలక్‌నుమా వద్ద పాతబస్తీ మెట్రో రైలు ప్రాజెక్టుకు శంకుస్థాపన 8న చేయనున్న సీఎం
- రూ.2000 కోట్ల ఖర్చుతో 5.5 కిలో మీటర్ల మేర మార్గం




**హైదరాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 8న మెట్రో రైలు రెండో దశ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఫలక్‌నుమా నుంచి శాలిబండ, చార్మినార్, సాలార్జంగ్ మ్యూజియం మీదుగా ఎంజీబీఎస్ వరకు ఈ రూట్ ఉంటుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో మూడు మార్గాల్లో మెట్రో రైలు అందుబాటులో ఉంది. మియాపూర్-ఎల్బీనగర్, రాయదుర్గం-నాగోల్, జూబ్లీ బస్ స్టేషన్-మహాత్మాగాంధీ సెంట్రల్ బస్ స్టేషన్ మధ్య మెట్రో కారిడార్లు ఉన్నాయి. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఈ -మిగతా3లో



# 140కోట్ల మంది నా కుటుంబ సభ్యులే

## ఆదిలాబాద్ సభలో ప్రధాని

- మోదీ గ్యారంటీ అంటే గ్యారంటీగా అమలయ్యే గ్యారంటీ: ప్రధాని మోదీ
- దేశ అభివృద్ధి కోసం రూ.వేల కోట్ల పనులను చేపట్టాం
- బీజేపీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతోంది
- 15 రోజుల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం
- బీజేపీతో తెలంగాణ అభివృద్ధి సాధ్యం
- కుటుంబ పార్టీలను నమ్మవద్దు

**ఆదిలాబాద్**

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండూ ఒకటేనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దోచుకోవడం, అబద్ధాలు చెప్పడం జూట్, లూఠ్ రెండే కుటుంబ పార్టీలకు తెలుసని ఆయన మండిపడ్డారు. సోమవారం ఆదిలాబాద్‌లో జరిగిన బీజేపీ విజయసంకల్ప సభలో మోదీ ప్రసంగించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అని తొలుత మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. లోక్‌సభ ఎన్నికలకు ఇంకా షెడ్యూలే రాలేదని, ఇది ఎన్నికల సభ కాదని అభివృద్ధి సభ అని చెప్పారు. సభలో మోదీ మాట్లాడుతూ 'తెలంగాణలో టీఆర్ఎస్, బీఆర్ఎస్‌గా మారిన తర్వాత ఎలాంటి మార్పు రాలేదు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏమీ మార్పు రాదు. కాళేశ్వరం -మిగతా3లో



## నాకు ఇంగ్లిష్ రాదని అవహేళన చేస్తున్నారు

- ప్రధాని మోదీకి కృతజ్ఞతలు..
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలన్న రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివి సీఎంను అయ్యా: రేవంత్ రెడ్డి

## రాబోయే కాలం
# బీఆర్ఎస్‌దే

- ఎన్టీఆర్‌కే ఒడిదుడుకులు తప్పలేదు.. మనమెంత?
- వచ్చే ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ మనమే గెలుస్తున్నాం
- ప్రభుత్వానికి ప్రతిపక్షం రుచి చూపిస్తాం.. ఎవరూ అధైర్య పడొద్దు
- కేడర్ కలిసికట్టుగా వచ్చే ఎన్నికల్లో పని చేయాలి
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఉండాలి
- కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడం లేదు



**హైదరాబాద్**

రాబోయే కాలం బీఆర్ఎస్ పార్టీదేనని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అలాగే, అభ్యర్థుల ఎంపికపై నేతల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. కరీంనగర్‌కు వినోద్‌కుమార్, పెద్దపల్లి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నామ నాగేశ్వరరావు, మహబూబాబాద్ అభ్యర్థిగా మాలోత్ కవిత పేర్లను కేసీఆర్ ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల కోసం ఖమ్మం, మహబూబాబాద్ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ఖరారు చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. ఖమ్మం తరఫున నామా నాగేశ్వర రావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత మరోసారి పోటీ చేస్తారని ఆ పార్టీ అధినేత కేసీఆర్ -మిగతా3లో



## ఆప్ కార్యాలయాన్ని ఖాళీ చేయాల్సిందే

- త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేసేందుకు జూన్ 15 వరకు గడువు
- ఢిల్లీ హైకోర్టుకు కేటాయించిన నేపథ్యంలో ఆప్ కార్యాలయాన్ని ఖాళీ చేయాలంటూ సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ
- తదుపరి నిర్ణయాన్ని నాలుగు వారాల్లో తమకు తెలియజేయాలని ఆదేశాలు

## మెగా డీఎస్సీ
# దరఖాస్తుల స్వీకరణ

- పూర్తి వివరాలతో బులెటిన్ విడుదల
- నేటి నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణ
- డీఎస్సీ పరీక్ష కోసం దరఖాస్తును ఆన్‌లైన్‌లోనే నింపాలి...
- మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డిలలో పరీక్ష కేంద్రాలు
- రిక్రూట్మెంట్ పరీక్షలు మే-జూన్ నెలల్లో నిర్వహించే అవకాశం

**హైదరాబాద్**

మెగా డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ రోజు (మార్చి 4) నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. నేటి నుంచి ఏప్రిల్ 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుకు సంబంధించి ఈ రోజు సమగ్ర వివరాలతో విద్యాశాఖ బులెటిన్‌ను విడుదల చేసింది. డీఎస్సీ పరీక్ష కోసం దరఖాస్తును ఆన్‌లైన్‌లోనే నింపాలి. దరఖాస్తుదారులు అన్ని వివరాలను పొందుపరచాలి. దరఖాస్తుదారు సంతకంతో కూడిన పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జతపరచాలి. పరీక్ష ఫీజు రూ.1,000గా ఉంది. అయితే పరీక్ష ఎప్పుడు ఉంటుందో -మిగతా3లో



# విదేశాల్లో 'మినీ ఇండియా'లు?

భారత్‌కు వెలుపల అత్యధిక భారతీయ జనాభా కలిగిన దేశాలు ఏవో మీకు తెలుసా? మారిషస్, యూకే, యూఏఈ, సింగపూర్‌తో సహా పలు దేశాల్లో భారతీయులు నివసిస్తున్నారు. కొన్ని దేశాల్లో 'మినీ ఇండియా'లు కూడా ఉన్నాయి. ఇక్కడ భారతీయుల ఇళ్లను సులభంగా గుర్తించవచ్చు. అవి ఏఏ దేశాలో ఇప్పుడు తెలుసుకుందాం.



**మారిషస్**

మారిషస్‌లో 70శాతం జనాభా భారతీయులని తెలిస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది. ఇది సాంస్కృతికరంగ స్వర్గధామం. ఇక్కడ భారతీయ ఆహార ఖజానా విరివిగా కనిపిస్తుంది. ఇది విదేశాల్లో స్థిరపడాలనుకున్న భారతీయుల ఉత్తమ ఎంపిక అని అంటారు.

**యూకే**

భారతదేశం- యునైటెడ్ కింగ్‌డమ్‌ల మధ్య సాంస్కృతిక సంబంధాలు ఉ?న్నాయి. యూకేలో కనిపించే భారతీయ రెస్టారెంట్‌లు, దుకాణాలు దీనికి తార్కాణంగా నిలుస్తాయి. యూకేలో భారత సంస్కృతి కనిపిస్తుంది. యూకేలోని కొన్ని ప్రాంతాలు.. మనం భారత్‌లోనే ఉన్నామా అని అనిపించేలా ఉంటాయి. యూకేలోనూ భారతీయులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు.

**యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్**

ఎమిరేట్స్‌లో ఎక్కడికి వెళ్లినా భారతీయులు తప్పనిసరిగా కనిపిస్తారు. ఇక్కడ ఉంటే ఇండియాలో ఉన్నట్టేనని చాలామంది అంటుంటారు. యూఏఈ మొత్తం జనాభాలో భారతీయులు 42 శాతం ఉన్నారు.

**సౌదీ అరేబియా**

సౌదీ అరేబియాలోని మొత్తం జనాభాలో 10 శాతం నుంచి 13 శాతం వరకూ భారతీయులు ఉన్నారు. ?ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో ఉన్న దేశంగా సౌదీ అరేబియా గుర్తింపు పొందింది.

**కెనడా**

మెరుగైన ఉద్యోగావకాశాలు, ఉన్నత జీవన ప్రమాణాలు ఉచిత ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు తదితర అదనపు ప్రయోజనాలు భారతీయులను కెనడావైపు మళ్లేలా చేస్తున్నాయి. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక సమాచారం ప్రకారం కెనడాలో గణనీయ సంఖ్యలో భారతీయులున్నారు.

**ఒమన్**

ఒమన్ మొత్తం జనాభాలో ప్రవాస భారతీయులు దాదాపు 20 శాతం ఉన్నారు. 23 నాటికి ఒమన్‌లో దాదాపు తొమ్మిది లక్షల మంది భారతీయులు ఉన్నారు. ఒమన్‌లోని భారతీ యులు అక్కడి సాంస్కృతిక వైభవానికి తోడ్పాటునందిస్తున్నారు.

**సింగపూర్**

2023లో సింగపూర్‌లో భారతీయుల జనాభా ఏడు లక్షలు. సింగపూర్ ప్రభుత్వం 'లిటిల్ ఇండియా' ప్రాంత అభివృద్ధికి చేయూతనందిస్తోంది. సింగపూర్ సాంస్కృతిక వైభవానికి అక్కడి భారతీయులు తోడ్పాటునందిస్తున్నారు.

**అమెరికా**

అమెరికాలో అత్యధిక సంఖ్యలో భారతీయులున్నారు. ప్రపంచంలో తమది రెండవ అతిపెద్ద భారతీయ ప్రవాసులు కలిగిన దేశమని యునైటెడ్ స్టేట్స్ పేర్కొంది. అమెరికాలో నివసిస్తున్న భారతీయులు కెరీర్‌ను మెరుగుపరుచుకోవడంలో పాటు పలు వ్యాపారాలు చేపడుతున్నారు.

# ఆ టెక్నాలజీతో జాగ్రత్త!

## మంత్రులను హెచ్చరించిన మోదీ



డీప్‌ఫేక్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ తన మంత్రులకు సూచించారు భారత ప్రధాని 'నరేంద్ర మోదీ' నిన్న ఢిల్లీలో జరిగిన మంత్రి మండలి చివరి అధికారిక సమావేశానికి అధ్యక్షత వహించి సుమారు గంటసేపు ప్రసంగిస్తూ.. కొన్ని హెచ్చరికలు జారీ చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు వివాదాలకు దూరంగా ఉండాలని, డీప్‌ఫేక్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ తన మంత్రులకు సూచించారు. ఏదైనా ప్రకటనలు చేసే ముందు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డీప్‌ఫేక్ టెక్నాలజీతో ప్రత్యర్థులు ఎంత దారుణానికైనా ఒడిగడతారని మోదీ వెల్లడించారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాబోయే లోక్‌సభ 2024 ఎన్నికల కోసం 195 మంది అభ్యర్థులతో మొదటి జాబితాను విడుదల చేసిన ఒక రోజు తర్వాత ఈ సమావేశం జరిగింది. ప్రధాని మోదీ మళ్లీ యూపీలోని వారణాసి నుంచి పోటీ చేయనుండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ బరిలోకి దిగారు. వాస్తవాలను వాక్రీకరించే దిశలో కొందరు డీప్‌ఫేక్ టెక్నాలజీ వాడతారని డీప్‌ఫేక్‌ల సమస్యను గురించి మోదీ వివరించారు. గతంలో కూడా దీని గురించి వెల్లడిస్తూ.. ఏఐ రూపొందించిన ఫోటోలు, వీడియోలు నిజమైనవిగా కనిపిస్తాయని పేర్కొన్నారు. దీనికి ఉదాహరణ తాను గార్బా చేస్తున్నట్లు చూపించిన వీడియో అని వెల్లడించారు.

ఆశ్రిత పక్షపాతం, అవినీతికి సంబంధించి విపక్ష 'ఇండియా' కూటమిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజానీకం తన కుటుంబమని, తన జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. తెలంగాణలోని ఆదిలాబాద్‌లో మోదీ సోమవారంనాడు ప్రసంగిస్తూ, 'ఇండి' కూటమిలో అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు వేళ్లూనుకున్నాయని, అందువల్లనే నెర్వస్‌తో ఉన్నారని విమర్శించారు. పరివార్‌వాద్ గురించి తాను ప్రశ్నించినప్పుడల్లా వారు మోదీకి కుటుంబ లేదంటూ మాట్లాడుతుంటారని కౌంటర్ ఇచ్చారు.

"నా జీవితం తెరిచిన పుస్తకం. 140 కోట్ల మంది ప్రజలు నా కుటుంబం. ఈరోజు కోట్లాది మంది ఆడ కూతుళ్లు, తల్లులు, సోదరీమణులు నా కుటుంబ సభ్యుల్లో ఉన్నారు. ప్రతి పేద వ్యక్తి నా కుటుంబం వ్యక్తే. ఎవరూ లేరనుకున్న వారికి మోదీ ఉన్నాడు. మోదీ వారి మనిషి" అని అన్నారు. ప్రజలందరికీ తన గురించి తెలుసునని, ప్రతి కదలికలను వారు గమినిస్తుంటారని చెప్పారు. ఒక్కోసారి అర్ధరాత్రి వరకూ పని చేస్తున్నప్పుడు ఆ వార్త బయటకు వస్తుందని, అంతగా శ్రమపడవద్దని, కొంత విశ్రాంతి తీసుకోమని కొందరు తనకు లేఖలు రాస్తుంటారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తన పోరాటం కొనసాగుతుందని అన్నారు.

"మేరా భారత్, మేరా పరివార్ అనే భావనతో నేను జీవిస్తుంటాను. నేను మీకోసం జీవిస్తున్నాను. మీ కోసం పోరాడుతున్నాను. మీ కోసం పోరాడుతూనే ఉంటాను. దృఢ సంకల్పంతో మీ కలలు పండిస్తాను" అని మోదీ భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రస్తావిస్తూ, ఇప్పటి వరకూ వికసిత్ భారత్ యాక్షన్ ప్లాన్‌కు ఇప్పటి వరకూ 15 లక్షల మందికి పైగా

# సడెన్‌గా విమాన ప్రయాణం క్యాన్సిల్ : పాపం ఆ జంట!

ఓ జంట సరదాగా గడిపేందుకు ట్రిప్ ప్లాన్ చేసుకున్నారు. ప్లాన్ ప్రకారం విమాన టికెట్లు కూడా బుక్ చేసుకున్నారు. అనుకోని విధంగా భయానక వ్యాధి బారినపడటం సడెన్‌గా తిరిగొచ్చాయల్సిన పరిస్థితి ఎదురయ్యింది. అయితే సదరు విమానయాన సంస్థ ఆ జంట నుంచి నిర్ధాక్షిణ్యంగా లక్షల్లో చార్జీలు వసూలు చేసింది. వారి పరిస్థితి ఇది అని వేడుకున్న ససేమిరా అంది విమానాయన సంస్థ. పాపం ఆ దంపతులుకు ఆ వ్యాధి వచ్చినందుకు బాధపడాలో లేక ప్రయాణ ఖర్చులు తడిసి మోపెడు అయ్యినందుకు బాధపడాలో తెలియని స్థితి ఎదురయ్యింది. ఈ చేదు ఘటన న్యూయార్క్ దంపతులకు ఎదురయ్యింది. జనవరిలో టోడ్(60) ప్యాట్రిసియా కెరెక్స్(70) దంపతులు జనరిలో న్యూయార్క్ నుంచి ఆక్లాండ్ వెళ్లేందుకు ఎయిర్ న్యూజలాండ్‌లో బిజినెస్ క్లాస్ బుక్ చేసుకున్నారు. ఏప్రిల్ వరకు అక్కడే ఆక్లాండ్‌లోనే గడపాలని అనుకున్నారు. అయితే ఆరువారాలకే ప్యాట్రిసియా అనారోగ్యం బారిన పడింది. ఆమెకు పిత్తాశయం క్యాన్సర్ ఉందని నిర్ధారణ అయ్యింది. నాలుగు నెలల కంటే ఎక్కువ బతకదన్నా విషాదవార్త ఆ దంపతులను నిలువున కుంగదీసింది. పైగా వెంటనే ట్రిప్ క్యాన్సిల్ చేసుకుని వచ్చేయాలని ఫ్యామిలీ డాక్టర్ కూడా సూచించడంతో తిరిగి వెళ్లిపోవాలని డిసైడ్ అయ్యింది ఆ జంట. అందుకోసమని తాము ముందుగా బుక్ చేసిన విమాన టికెట్లను క్యాన్సిల్ చేసి రీ షెడ్యూల్ చేయామని సదరు



విమానయాన సంస్థను కోరారు. అయితే సదరు విమానాయన సంస్థ రిటర్న్ టికెట్లు ధర ఏకంగా రూ. 18 లక్షలు దాక అవుతుందని స్పష్టం చేసింది. షాక్‌కి గురయ్యిన ఆ దంపతులు తమ పరిస్థితిని వివరించి వేడుకున్నారు. టోడ్ తన భార్య అనారోగ్య పరిస్థితి కారణంగా తమ ట్రిప్ క్యాన్సిల్ చేసుకున్నామని విమానాయన అధికారులకు తెలిపారు. ఇంతటి విషాదంలో ఇంతలా ఆర్థిక భారం మోపొద్దని ఎంతలా అభ్యర్థించినా సదరు విమానయాన అధికారులు అంగీకరించ లేదు. అయినా ఒక కస్టమర్ అనారోగ్య రీత్యా లేదా అనుకోని పరిస్థితుల వల్ల వెనక్కి వచ్చేయాల్సి వస్తే ఉండే కస్టమర్ ఎమర్జెన్సీ పాలసీని వర్తింపచేయొచ్చు. అయితే అధికారులు ఆ పాలసీని ఫాలో అవ్వకపోగా వేరే విమాన టికెట్లు బుక్ చేయాలంటే కనీసం రూ. 6.5 లక్షలు చెల్లించక తప్పదని తెగేసి చెప్పేసింది ఎయిర్ న్యూజిలాండ్. పాపం ఆ దంపతులు హెల్త్ ఎమర్జెన్సీ దృష్ట్యా అంతమొత్తం చెల్లించి వెనక్కి వచ్చేశారు. అసలు న్యూజిలాండ్ వాసులు ఇంత కఠినంగా వ్యవహిరస్తారని మాకు తెలియదు అన్నారు ఆ దంపతులు. ఇది న్యూజిలాండ్ స్థాయికి తగని పని అని ఆవేదనగా చెప్పారు ఆ దంపతులు. ఇలాంటి విపత్కర స్థితిలో ఇంతలా వసూలు చేయడం అనేది ఏవిధంగా చూసిన సరైనది కాదన్నారు. ఆ దంపతులు ఎదుర్కొన్న చేదు అనుభవం గురించి తెలుసుకున్న ఎయిర్ న్యూజిలాండ్ వెంటనే స్పందించి వారికి క్షమాపణలు చెప్పింది. వేరే విమాన టిక్కెట్లు బుక్ చేసేందుకు అయ్యిన అదనపు టిక్కెట్లు ఖర్చులను కూడా వాసను ఇస్తామని స్పష్టం చేసింది. నిజానికి ఒక కస్టమర్‌కి ఏదైన విపత్కర పరిస్థితి ఎదురయ్యితే చివరి నిమిషంలో టికెట్ క్యాన్సిల్ చేసి మరోక విమానంలో ప్రయాణించేలా చేసే వెసులబాటు ఉందని చెప్పడమే గాక ఆ దంపతులకు కలిగిన ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాని పేర్కొంది. పైగా మరోసారి క్షమాపణలు చెప్పింది ఎయిర్ న్యూజిలాండ్. బస్, ట్రెయిన్ టికెట్లు క్యాన్సిల్ చేసుకుని డబ్బులు పోయినా అంత భయం అనిపించదు కానీ విమాన టికెట్లు క్యాన్సిల్ చేస్తే మాత్రం లక్షల్లో డబ్బు ఖర్చు చేయాల్సిందే. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో వెసులుబాటు ఉంటుందిగానీ లేదంటే ఖర్చులు తడిసిమోపడవ్వడం గ్యారంటీ.

## సస్పెన్స్‌లో తల్లీకొడుకుల సీట్లు.. విడిగా వరుణ్ గాంధీ పోటీ?



లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలున్న ఉత్తరప్రదేశ్ చాలా కీలకమైన రాష్ట్రం. ఇక్కడ మొత్తం 80 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ క్రమంలో 2024 లోక్‌సభ ఎన్నికలకు ఈ రాష్ట్రానికి చెందిన 51 స్థానాలకు బీజేపీ మొదటి విడతలో అభ్యర్థులను ప్రకటించింది. బీజేపీ ప్రకటించిన మొదటి విడత అభ్యర్థుల జాబితాలో పిలిభిత్, సుల్తాన్‌పూర్, కైసర్‌గంజ్, రాయ్‌బరేలి, మైన్‌పురి, మరికొన్ని ముఖ్యమైన స్థానాలు లేవు. వీటిలో పిలిభిట్ లోక్‌సభ స్థానం నుంచి ప్రస్తుతం వరుణ్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఆయన తల్లి, కేంద్ర మాజీ మంత్రి మేనకా గాంధీ సుల్తాన్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్నారు. ఇక్కడి రాష్ట్ర బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం.. రైతులకు సంబంధించిన సమస్యలపై పార్టీ నాయకత్వంతోపాటు స్థానిక బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేక గళం వినిపించిన వరుణ్ గాంధీకి ఈసారి టిక్కెట్ ఉండకపోవచ్చు అంటున్నారు. ఒకప్పుడు తన తండ్రి సంజయ్ గాంధీ ప్రాతినిధ్యం వహించిన అమేథీ నుంచి ప్రతిపక్ష భారత కూటమి మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా వరుణ్ గాంధీ పోటీ చేయవచ్చన్న ఊహాగానాలు ఉన్నాయి.

## ఆప్ కార్యాలయాన్ని ఖాళీ చేయాల్సిందే



**న్యూఢిల్లీ:** సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలోని తమ ప్రధాన కార్యాలయాన్ని ఖాళీ చేయాలని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు జూన్ 15 వరకు గడువు విధించింది. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేసేందుకు అధికార పార్టీకి కోర్టు సుధీర్ఘ గడువు ఇచ్చింది. అయితే ఢిల్లీ జిల్లా కోర్టును విస్తరించే నిమిత్తం ఈ స్థలాన్ని ఢిల్లీ హైకోర్టుకు కేటాయించిన నేపథ్యంలో ఆప్ కార్యాలయాన్ని ఖాళీ చేయాలంటూ సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత ప్రదేశంలో కొనసాగే హక్కు ఆప్‌కు లేదని పేర్కొంది. పార్టీ కార్యాలయం కోసం ప్రత్యామ్నాయ స్థలం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి దరఖాస్తు చేసుకునేందుకు అనుమతినించింది. ఈ అప్లికేషన్‌ను ప్రాసెస్ చేసి.. తదుపరి నిర్ణయాన్ని నాలుగు వారాల్లో తమకు తెలియజేయాలని ల్యాండ్ అండ్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని కోరింది. ఈ మేరకు సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్‌లు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తీర్పు వెల్లడించింది.

## ఢిల్లీ లిక్కర్ స్కాం: కేజ్రీవాల్ వర్చువల్ విచారణపై ఈడీ స్పందన



**న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జారీ చేసిన సమన్లపై ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం స్పందించారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ విచారణకు వర్చువల్‌గా హాజరువుతానని తెలిపారు. అది కూడా మార్చి 12వ తేదీ తర్వాతే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అయితే తాజాగా కేజ్రీవాల్ విచారణపై ఈడీ బదులిచ్చింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించే అవకాశం లేదని దర్యాప్తు సంస్థ తెలిపింది. కాగా ఫిబ్రవరి 27న లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌కు ఈడీ ఎనిమిదోసారి సమన్లు పంపిన విషయం తెలిసిందే. మార్చి నాలుగో తేదీన తమ ఎదుట విచారణకు హాజరు కావాలని తెలిపింది. అయితే ఎప్పటిలాగే ఈడీ నోటీసులను ఢిల్లీ సీఎం భేఖతారు చేశారు. దర్యాప్తు స్థంస్థ విచారణకు ఆయన హాజరు కాలేదు. ఇక గతంలోనూ ఈడీ విచారణకు ఏడుసార్లు కేజ్రీవాల్ డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. ఈడీ నోటీసులు చట్టవిరుద్ధమంటూ, రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన ఆరోపించారు. పదే పదే సమన్లు పంపడం మానుకోవాలని, కోర్టు నిర్ణయం కోసం ఎదురుచూడాలని పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌కి మరోసారి జాక్‌పాట్!



రాజస్థాన్‌లోని బికనీర్ లోక్‌సభ స్థానానికి కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌ను భారతీయ జనతా పార్టీ వరుసగా మరోసారి అభ్యర్థిగా ప్రకటించింది. ఈ స్థానానికి ఆయన పోటీ చేయడం ఇది వరుసగా నాలుగోసారి. అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన తర్వాత బికనీర్ చేరుకున్న మేఘ్‌వాల్‌కు పార్టీ మద్దతుదారులు ఘనంగా స్వాగతం పలికారు. మేఘ్వాల్ 2009లో తొలిసారిగా బికనీర్ నియోజకవర్గం నుండి బీజేపీకి ప్రాతినిధ్యం వహిస్తూ పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యారు . 2019 లోక్‌సభ ఎన్నికల్లో అర్జున్ రామ్ మేఘ్వాల్ తన బంధువు, కాంగ్రెస్ నాయకుడు మదన్ గోపాల్ మేఘ్‌వాల్‌ను ఓడించి బికనీర్ స్థానాన్ని గెలుచుకున్నారు . తనపై నమ్మకం ఉంచి నాలుగోసారి సీట్ ఇచ్చినందుకు అర్జున్ రామ్ మేఘ్వాల్ బీజేపీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజస్థాన్‌లో 25 పార్లమెంటరీ నియోజకవర్గాలు ఉన్నాయి. వచ్చే లోక్ సభ ఎన్నికలకు వీటిలో 15 మంది అభ్యర్థుల పేర్లను బీజేపీ తన తొలి జాబితాలో విడుదల చేసింది. వీరిలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, నలుగురు కేంద్ర మంత్రులు, ఒక పారాలింపియన్ ఉన్నారు. కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన మహేంద్రజిత్ మాల్వియా, జ్యోతి మిర్ధాలకు బీజేపీ టికెట్లు ఇచ్చింది. మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే కుమారుడు, సిట్టింగ్ ఎంపీ దుష్యంత్ సింగ్‌కు కూడా పార్టీ ఝులావర్ బరన్ నుంచి మరోసారి టిక్కెట్లు ఇచ్చింది.

# రాబోయే కాలం బీఆర్ఎస్‌దే

-మొదటి పేజి తరువాయి

ప్రకటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ ముఖ్యనేతల భేటీ జరిగింది. ఈ భేటీలో కేసీఆర్ స్వయంగా ఈ పేర్లను ప్రకటించారు. "వచ్చే ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ మనమే గెలుస్తున్నాం. ప్రభుత్వానికి ప్రతిపక్షం రుచి చూపిస్తాం. ఎవరూ అధైర్య పడొద్దు. కేడర్ కలిసికట్టుగా వచ్చే ఎన్నికల్లో పని చేయాలి.. నేతలంతా కలిసికట్టుగా పని చేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విసుగు ప్రారంభమైందని.. కాంగ్రెస్ నేతలు వాళ్లల్లో వాళ్లే కొట్టుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, ఆరోపణలు ప్రారంభమయ్యాయన్నారు. రాబోయే కాలం మనదేనని శ్రేణులకు తెలిపారు. ఈ నెల 12న కరీంనగర్‌లో సభ నిర్వహించనున్నట్లు తెలిపిన కేసీఆర్.. ఆ తర్వాత ఖమ్మంలోనూ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

..దళితబంధు ఎన్నికల కోసం తేలేదు. ఒక విజన్ కోసం తెచ్చాను. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. పార్టీని వీడి వెళ్ళే నేతలతో మనకు ఏం నష్టం లేదు. ఎన్టీఆర్‌కే రాజకీయాల్లో ఒడిదుడుకులు తప్పలేదు. మనమెంత!. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీగా ఉన్న టీడీపీ ఘోరంగా ఓడిపోయింది. తిరిగి మళ్లీ పుంజుకుంది. రాజకీయాల్లో ఒడిదుడుకులు వస్తాయి తట్టుకోవాలి. మనకు గ్రౌండ్ లో పరిస్థితి అనుకూలంగా ఉంది. నేతలు కలిసికట్టుగా పార్టీ అభ్యర్థులను గెలిపించాలి. ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావటం లేదు. ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది..

.. మనం ప్రజలకు చేయాల్సింది చేశాం. అయినా ప్రతిపక్ష



పాత్ర ఇచ్చారు. ప్రజలకు మన విలువ తెలుస్తుంది. రాబోయే రోజులు మనవే. ప్రభుత్వానికి పై వ్యతిరేకత అంశాలు మనం వెతుక్కోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వమే మనకు ఎజెండా ఇస్తుంది. వచ్చే రోజుల్లో వాళ్ళలో వాళ్ళే కొట్టుకుంటారు. కరీంనగర్ సభ తర్వాత ఖమ్మం లో మరో బహిరంగ సభ ఏర్పాటు చేద్దాం. ఒక్కో నియోజక వర్గానికి ముగ్గురు సమన్వయకర్తలు నియమించుకుందాం" అని ఆ సమీక్షలో కేసీఆర్ వ్యాఖ్యానించారు.

ఇక.. ఖమ్మం,మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జ్ గా పల్లా రాజేశ్వర్ రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర,బండి పార్థసారథి రెడ్డిలను నియమిస్తున్నట్లు తెలిపారాయన.

మొత్తం నాలుగుసార్లు ఖమ్మం ఎంపీగా పోటీ చేసిన నామా.. రెండుసార్లు నెగ్గారు. 2009లో టీడీపీ నుంచి పోటీ చేసి.. కాంగ్రెస్ అభ్యర్థి రేణుకా చౌదరి మీద గెలిచారు. గత ఎన్నికల్లో టీఆర్ఎస్(బీఆర్ఎస్) తరఫున పోటీ చేసిన నామా.. మళ్లీ రేణుకా చౌదరిపైనే నెగ్గడం విశేషం. ఇదిలా ఉంటే.. సిట్టింగ్ ఎంపీగా ఉన్న నామా నాగేశ్వరరావుకు బీఆర్ఎస్ టికెట్ దక్కకపోవచ్చని.. ఆయన బీజేపీ వైపు చూస్తున్నారంటూ గత కొంతకాలంగా ప్రచారం నడుస్తోంది. ఈ క్రమంలో నామా పేరును స్వయంగా కేసీఆర్ ప్రకటించడం గమనార్హం. అలాగే.. మహబూబాబాద్ నుంచి కూడా సిట్టింగ్ అభ్యర్థికే టికెట్ కేటాయించింది పార్టీ. మరోవైపు నిన్న కరీంనగర్, పెద్దపల్లి అభ్యర్థుల విషయంలోనూ కేసీఆర్ పార్టీ శ్రేణులకు స్పష్టత ఇచ్చారు. కరీంనగర్ నుంచి వినోద్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్ పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే.. అధికారికంగా వీళ్ల పేర్లను పార్టీ ప్రకటించాల్సి ఉంటుంది.

# 140 కోట్ల మంది నా కుటుంబ సభ్యులే

-మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టుపై బీఆర్ఎస్ కుంభకోణం చేస్తే ఆ స్కామ్ ఫైళ్లను కాంగ్రెస్ తొక్కి పట్టింది. మీరు తిన్నారు. మేమూ తింటాం అని కాంగ్రెస్ అంటోంది. మోదీ గ్యారెంటీపై ప్రస్తుతం దేశంలో చర్చ జరుగుతోంది. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ. వేల కోట్ల అభివృద్ధి పనులకు ఇవాళ శంకుస్థాపన చేసుకున్నాం. దేశంలో అభివృద్ధి ఉత్సవం జరుగుతోంది. తెలంగాణప్రజల మధ్య ఈ ఉత్సవం జరుపుకోవడానికి నేను ఇక్కడికి వచ్చా. బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి ఉత్సవం చేస్తోంది. ఈ పదిహేను రోజుల్లో వివిధ రాష్ట్రాల్లో రెండు ఐఐటీలు, 3 ఐఐఎంలు, ఒక్క ఐఐఎస్, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాం. ఇప్పుడు చెప్పండి ఇది అభివృద్ధి ఉత్సవం అవునా కాదా.. ఎన్నికలు వచ్చినపుడు ఎన్నికల గురించి చూసుకుందాం. నిన్న మంత్రి వర్గం, అధికారులు అందరం కలిసి రోజంతా వికసిత్ భారత్ గురించి చర్చించాం. వికసిత్ భారత్‌పై 15 లక్షల మంది ప్రజలు తమ సూచనలు చేశారు. ఇప్పటికి 3 వేల సమావేశాలు పెట్టాం. 11 లక్షల మంది వికసిత్ భారత్‌లో భాగస్వాములయ్యారు. తెలంగాణలోని గ్రామగ్రామంలో యువకులు, మహిళలు, రైతులు, కార్మికులు అందరూ కలిసి అబ్ కీ బార్.. చార్ సౌ పార్ అని నినదిస్తున్నారు. అబ్ కీ బార్ నాలుగు వందలపైన.. బీజేపీకి ఓటు వెయ్యాలి. దేశంలో జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ కార్యక్రమాలు నిదర్శనం. తెలంగాణ ప్రజల కలను సాకారం చేసేందుకు కేంద్రం సహకరిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పదేళ్లు అవుతోంది. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. తెలంగాణలో హైవేలను అభివృద్ధి చేస్తున్నాం. వికసిత్ భారత్ లక్ష్యంగా పాలన సాగిస్తున్నాం. రూ.56వేల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టాం. ఎన్టీపీసీ రెండో యూనిట్‌తో తెలంగాణ అవసరాలు తీరుతాయి. 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ఎన్టీపీసీని జాతికి అంకితం చేశాం. ఆర్థిక వ్యవస్థ బలపడితే రాష్ట్రాలకు లాభం కలుగుతుంది. ఆర్థిక వ్యవస్థ బలపడితే దేశంపై విశ్వాసం పెరుగుతుంది. పేదలు, దళితుల అభివృద్ధికి కేంద్రం అనేక చర్యలు చేపట్టింది. వచ్చే పదేళ్లలో భారత్ అభివృద్ధిపరంగా మరింత ముందుకెళ్తుంది. కేంద్రం తీసుకున్న చర్యలతో దేశవ్యాప్తంగా 25కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్ జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ.. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు వర్చువల్‌గా శంకుస్థాపన. ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ.

ఇప్పటికే పూర్తి అయిన 1600 మెగావాట్ల విద్యుత్ కేంద్రం. సుమారు 10,599 కోట్ల రూపాయలతో ప్రాజెక్ట్ నిర్మాణం.

రాంజీగోండు, కొమురం భీములు పుట్టిన భూమి ఇది. వాళ్లు



స్వాతంత్రం కోసం పోరాడారు. బీజేపీ రాకపోతే ఆదివాసి మహిళ దేశానికి రాష్ట్రపతి అయ్యేదా. భగవాన్ బిర్సాముండా పుట్టినరోజును అధికారికంగా జరుపుకునే వాళ్లమా. హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ట్రైబల్ మ్యూజియమ్‌కు రాంజీ గోండు పేరు పెడుతున్నాం. కుటుంబ పార్టీలకు ఇది సహించదు. మేం జాతి కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా వారు అడ్డుపడుతున్నారు. బీజేపీ ఆదివాసిల కోసం పనిచేస్తోంది. ఆదివాసీల కోసం బీజేపీ పీఎంజన్‌మన్‌యోజన ప్రారంభించింది. తెలంగాణలో సమ్మక్కసారక్క ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. మోదీకి గ్యారెంటీపై దేశంలో ప్రస్తుతం చర్చ నడుస్తోంది. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తి అయ్యే గ్యారెంటీ. తెలంగాణ రైతుల కోసం పసుపు బోర్డు ఇచ్చాం. పసుపు రైతులకు అన్ని రకాల మద్దతు ఇస్తాం. తెలంగాణకు ఒక మెగాటెక్స్‌టైల్ పార్కు ఇచ్చాం. నా జీవితం తెరిచిన పుస్తకం. ఇది ఎన్నికల సభ కాదు.. ఎన్నికల తేదీలు ఇంకా ప్రకటించనే లేదు. మీరందరూ వికసిత్ భారత్ కోసం ఇక్కడకు రావడం సంతోషంగా ఉంది. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు.

దేశ అభివృద్ధి కోసం రూ.వేల కోట్ల పనులను చేపట్టాం. బీజేపీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతోంది. 15 రోజుల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. 15 రోజుల్లో రెండు ఐఐటీలు, ఓ ట్రిపుల్ ఐటీ, ఒక ఐఐఎం, ఎయిమ్స్‌ను ప్రారంభించాం. దేశ అభివృద్ధి కోసం రూ.వేల కోట్ల పనులను చేపట్టాం. తెలంగాణలో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వికసిత్ భారత్‌పై నిన్న మంత్రులు, అధికారులతో సుదీర్ఘంగా చర్చించాం. బీజేపీతో తెలంగాణ అభివృద్ధి సాధ్యం. కుటుంబ పార్టీలను నమ్మవద్దు. కుటుంబ పార్టీలో రెండే అంశాలు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే. ఒకటి దోచుకోవడం, రెండోది అబద్ధాలు చెప్పడం. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు జరిగిందేమీ లేదు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగింది అన్న కాంగ్రెస్ ఇప్పుడు ఏం చేస్తోంది?. ?నా జీవితం తెరచిన పుస్తకం. మోదీ అంటే పక్కా గ్యారెంటీ అభివృద్ధి. నా ఇంటిని వదిలిపెట్టి.. ఓ లక్ష్యంతో వచ్చాను. నా జీవితం దేశం కోసం అంకితం. మీ బిడ్డల కోసం నేను పరితపిస్తున్నాను. ఆదివాసీ సమాజం కోసం బీజేపీ కృషి చేస్తుంది. ఆదివాసీల గౌరవాన్ని పెంచేందుకు బీజేపీ పనిచేస్తుంది. బీజేపీ రాకముందు ఆదివాసీ మహిళ రాష్ట్రపతి అవుతుందని ఎవరైనా ఊహించారా?. మోదీ గ్యారంటీపై దేశవ్యాప?ంగా చర్చ జరుగుతుంది. మోదీ గ్యారంటీ అంటే కచ్చితంగా నెరవేరుతుంది. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లకుపైగా లోక్‌సభ స్థానాల్లో గెలుపే మా లక్ష్యం. రాంజీ గోండు పేరుతో హైదరాబాద్‌లో మ్యూజియం ఏర్పాటు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా ఏడు టెక్స్‌టైల్ పార్కుల్లో తెలంగాణకు ఒకటి కేటాయించాం. సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ, రైతుల కోసం పసుపు బోర్డును ఏర్పాటు చేశాం.

**దేశమంతా నా కుటుంబమే..**

నేను చిన్నప్పుడు ఒక కలతో ఇళ్లు విడిచిపెట్టా. దేశ ప్రజల కోసం జీవించాలని ఇళ్లు విడిచిపెట్టా. మీ కలల కోసమే నా సంకల్పం. నాకు ప్రత్యేక కలలు ఏమీ లేవు. ఇందుకే దేశంలోని కోట్ల మంది నన్ను వారి కుటుంబ సభ్యుడు అని అనుకుంటారు. 140 కోట్ల మంది నా కుటుంబ సభ్యులే. నా దేశం నా కుటుంబం అన్న భావనతో మీ కోసం నేను జీవిస్తున్నా. అందుకే దేశం ఈరోజు నాది మోదీ కుటుంబమే(మై హూ మోదీకా పరివార్) అని చెబుతోంది. అయోధ్య రామ మందిరంలో బంగారు దర్వాజ, మందిరంలోని బంగారు ధ్వజ స్తంభం నిర్మాణంలో తెలంగాణ పాత్ర ఉంది. రామ్‌లల్లా ఆశీర్వాదం తెలంగాణ ప్రజలపై ఉంటుంది. వికసిత్ తెలంగాణ లక్ష్యాన్ని మేం తప్పకుండా పూర్తిచేస్తాం. రానున్న 25 ఏళ్లలో కష్టపడి దేశాన్ని ప్రపంచంలోనే అగ్ర దేశాల్లో ఒకటిగా తయారు చేయాలి. మీ ఆశీర్వాదం నాకు కావాలి. మీ ప్రేమ కావాలి' అని మోదీ తన ప్రసంగాన్నిముగించారు.

**అభివృద్ధిలో రేవంత్‌కు పూర్తి సహకారం..**

**రూ.6 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ**

తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా సహకరిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో వర్చువల్ విధానంలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. "రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్‌కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ.56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో కొత్త అధ్యయనాన్ని లిఖించాం" అని అన్నారు. అంబారీ - ఆదిలాబాద్ - పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళి సై, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశాంతి పార్టీలో చేరిన బాబూమోహన్

హైదరాబాద్: సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్ ప్రజాశాంతి పార్టీలో చేరారు. కేఏపాల్ సమక్షంలో సోమవారం ప్రజాశాంతి పార్టీ కండువా కప్పుకున్నారు బాబూమోహన్. కాగా ఇటీవలే బాబూ మోహన్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. భవిష్యత్తులో వరంగల్ జిల్లా ఎంపీగా పోటీ చేస్తానని ఆ సయంలోనే బాబూ మోహన్ వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బాబూ మోహన్ పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరకు ఆయనకు అందోల్ నుంచి బీజేపీ టికెట్ ఇచ్చింది. అయితే ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దామోదర రాజనరసింహ గెలపొందారు. బాబూ మోహన్ మూడో స్థానానికే పరిమితమయ్యారు.




## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే అత్యధిక ఎంపీ స్థానాలు..



లోక్‌సభ ఎన్నికలు-2024లో తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను సొంతం చేసుకోనుందని ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ అంచనా వేసింది. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా అత్యధికంగా 9 స్థానాలను హస్తం పార్టీ గెలవనుందని లెక్కగట్టింది. ఇక బీజేపీ 5 చోట్ల విజయం సాధిస్తుందని విశ్లేషించింది. కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో బీజేపీ గెలుస్తుందని విశ్లేషించింది. ఇక రాష్ట్రంలో అధికారాన్ని చేజార్చుకున్న బీఆర్ఎస్ పార్టీ ఈసారి కేవలం 2 స్థానాలకే పరిమితం కానుందని అంచనా వేసింది. ఇక అసదుద్దీన్ సారథ్యంలోని ఏఐఎంఐఎం పార్టీ ఒక సీటులో విజయం సాధిస్తుందని పేర్కొంది. హైదరాబాద్ స్థానం నుంచి ఎంఐఎం మరోసారి హస్తగతం చేసుకోనుందని పేర్కొంది. ఇక గత లోక్‌సభ ఎన్నికలు-2019లో టీఆర్ఎస్(ప్రస్తుతం బీఆర్ఎస్)- 9 సీట్లు, బీజేపీ - 4, కాంగ్రెస్ -3, ఏఐఎంఐఎం -1 సీటు గెలుచుకున్న విషయం తెలిసిందే. అంతకుముందు 2014 లోక్ సభ ఎన్నికల్లో టీఆర్ఎస్- 11, కాంగ్రెస్-2, బీజేపీ-1, ఏఐఎంఐఎం-1, టీడీపీ-1, వైఎస్సార్‌సీపీ-1 చోట్ల విజయం సాధించాయి.

## నాకు ఇంగ్లిష్ రాదని అవహేళన చేస్తున్నారు

**ఆదిలాబాద్ :** రాష్ట్రాభివృద్ధికి సహకరించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జిల్లా ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. విభజన చట్టం ప్రకారం 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్రంతో ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందుకు.. జిల్లా పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీకి సీఎం రేవంత్, మంత్రి సీతక్క స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. దాదాపు రూ.6వేల కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా మోదీ శంకుస్థాపన చేశారు. రామగుండం ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ ప్రధాన మంత్రి జాతికి అంకితం చేశారు. అండర్ డ్రైనేజ్ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆదిలాబాద్- బేల- మహారాష్ట్ర రోడ్డు విస్తరణ పనులు, రైల్వే విద్యుదీకరణ మార్గానికి ప్రధాని మోదీ ప్రారంభోత్సవం చేశారు తనకు ఇంగ్లిష్ రాదని కొంతమంది అవహేళన చేస్తున్నారని... కానీ తాను ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివి... ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లెక్చరర్లు, టీచర్ల ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తమ ప్రభుత్వం మూడు నెలల్లోనే 30వేల మందికి నియామక పత్రాలను అందించిందన్నారు. రైతును రాజుగా చేసే పాలనకు నాంది పడింది ఈ ఎల్బీ స్టేడియంలోనే అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో సహకరిస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. తెలంగాణ ప్రజల తరఫున ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. ప్రాజెక్ట్‌లో మిగిలిన వాటికి అన్ని విధాలుగా సహకరిస్తాం. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన ప్రధానికి సాదర స్వాగతం. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో వెనుకబడ్డాం. కేంద్రంతో పదేపదే ఘర్షణాత్మకమైన వైఖరితో ఉంటే రాష్ట్ర అభివృద్ధి వెనుకబడుతుంది. రాష్ట్రాభివృద్ధి కార్యాచరణతో ముందుకెళ్తాం. మావైపు నుంచి ఎలాంటి భేషజాలు లేవు. గుజరాత్‌లా తెలంగాణ అభివృద్ధి చెందేందుకు మీ సహకారం కావాలి. ప్రధానమంత్రి అంటే మాకు పెద్దన్నలాంటివారు. విభజన చట్టంలో నాలుగువేల మెగావాట్లకు బదులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం. దేశంలో ఐదు ట్రిలియన్ ఎకానమీ సాధనకు తెలంగాణ సహకరిస్తుంది. కంటోన్మెంట్ రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించారు. ఇది తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన స్కైవేల నిర్మాణానికి ఇది ఉపయోగపడుతుంది. ఆదిలాబాద్‌కు నీళ్లు ఇవ్వాలంటే తుమ్మిడిహట్టి నిర్మించాలి. దీని కోసం భూసేకరణకు కావాల్సిన పరిహారాన్ని తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి. తెలంగాణ సాధనలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులది కీలక పాత్ర అన్నారు. విద్యార్థులు, యువత త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ సాకారమైందన్నారు. తెలంగాణ ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని యువత భావించిందని, కానీ గత పదేళ్ల పాటు తెలంగాణను పాలించిన కుటుంబం... యువత ఆకాంక్షలు నీరుగార్చిందన్నారు. తాను జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు మీడియంలో చదువుకున్నానని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పోరేట్ స్కూళ్లలో చదవలేదని చురక అంటించారు. గత ప్రభుత్వం వేలాది గురుకులాలు నిర్మించామని గొప్పగా చెప్పుకుందని... కానీ ఒక్క శాశ్వత భవనం లేదని విమర్శించారు. వసతులు లేక పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవారు చేపలు, గొర్రెలు, బర్రెలు మాత్రమే పెంచాలన్నట్లుగా గత ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. రేషనలైజేషన్ పేరిట కేసీఆర్ ఆరు వేల పాఠశాలలను మూసివేశారని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ.150 కోట్లతో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓబీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నిటినీ ఒకే క్యాంపస్‌లో ఒక యూనివర్సిటీ మోడల్‌లో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## ఓల్డ్ సిటీలో మెట్రో రెండో దశ పనులకు శంకుస్థాపన


-మొదటి పేజి తరువాయి

నెల 8న పాతబస్తీలోని ఫలక్‌నుమా వద్ద పాతబస్తీ మెట్రో రైలు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ మార్గంలో ఐదు స్టేషన్లు వుంటాయి. మొత్తం 5.5 కిలోమీటర్ల మార్గంలో చేపట్టనున్న ఈ నిర్మాణానికి సుమారు రూ. 2000 కోట్ల వరకు ఖర్చు కానుంది.

## మెగా డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ

-మొదటి పేజి తరువాయి

వెల్లడించలేదు. కానీ పరీక్ష కేంద్రాలను పేర్కొన్నారు. మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డిలలో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.




**ఎక్కడ ఎన్ని ఖాళీలు?**

అత్యధికంగా హైదరాబాద్‌లో 878 ఖాళీలు ఉన్నాయి. నల్గొండలో 605, నిజామాబాద్‌లో 601, ఖమ్మంలో 757, సంగారెడ్డిలో 551, కామారెడ్డిలో 506 ఖాళీలు ఉన్నాయి. తెలంగాణ విద్యా శాఖ 11,602 ఉపాధ్యాయ పోస్టుల కోసం డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ రిక్రూట్మెంట్ పరీక్షలు మే-జూన్ నెలల్లో నిర్వహించే అవకాశముంది. స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులతో పాటు సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టుల కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తెలంగాణ విద్యా శాఖ దీంతో పాటు మరో నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేసింది. డీఎస్సీ ద్వారా 6,508 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు (ఎస్జీటీ), 2,629 స్కూల్ అసిస్టెంట్లు, 727 లాంగ్వేజ్ పండిట్స్, 182 ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు (పీఈటీ), 1,106 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, 79 స్కూల్ అసిస్టెంట్ కేడర్ కింద భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫై చేసిన 5,089 ఖాళీలు కూడా ఉన్నాయి.

## సంపాదకీయం

# వినికిడి పట్ల అవగాహన ఏదీ?

మాట్లాడడానికి, వినికిడి అవినాభావ సంబంధముంది. చెవులు వినిపిస్తేనే మాటలు వస్తాయి. మనకు వినిపించే శబ్దాలు మెదడులోకి వెళ్లి నిక్షిప్తం అవుతాయి. ఆయా మాటలను వినటం, వాటిని అనుకరించటం ద్వారానే మాటలు నేర్చుకుంటామనే సంగతి చాలామందికి తెలియదు. పుట్టిన వెంటనే ఏడుపుతో పాటు చుట్టుపక్కల శబ్దాలనూ వినటం జరుగుతుంది. తద్వారా పరిసరాలను, ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం మొదలెడతాం. తల్లి మాటకు మనసు ఉప్పొంగినా, తండ్రి మాటకు ఒళ్లు పులకించినా అంతా వినికిడి ద్వారానే. మాటలు రావటానికి వినికిడి అత్యంత కీలకం. అన్నింటికీ వినికిడే మూలం. వినికిడి లేకపోతే జీవితమే నిశ్శబ్దంగా మారిపోతుంది. దీన్ని సకాలంలో గుర్తించలేకపోవటం మూలంగానే ఎంతోమంది చెవిటి–మూగ పిల్లలుగా మిగిలిపోతుండటం విషాదం.పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భం సమయంలోనే శబ్దాలను వినగలుగుతారు. పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తించగలుగుతారు కూడా. అయితే కొందరు పిల్లలకు పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది. కొందరికి మాటలు వచ్చిన తర్వాత రకరకాల సమస్యలతో వినికిడి దెబ్బతినొచ్చు.దురదృష్టవశాత్తు మనదేశంలో ప్రతి వెయ్యి శిశువుల్లో 5–6 మంది వినికిడి లోపంతో పుడుతున్నారని, వీరిలో తీవ్ర వినికిడి లోపం గలవారు 1–2 మంది ఉంటున్నారని అంచనా. గర్భిణులు వేసుకొనే కొన్నిరకాల యాంటీబయోటిక్ మందుల తోనూ పిల్లల్లో వినికిడి లోపం తలెత్తొచ్చు. పుట్టిన వెంటనే ఏడ్వకపోవటం వల్ల మెదడుకు తగినంత ఆక్సిజన్ అందక మాటలు, వినికిడికి సంబంధించిన భాగాలు దెబ్బతిన వచ్చు. వినికిడి లోపానికి దారితీయొచ్చు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం– ప్రపంచవ్యాప్తంగా 46.6 కోట్ల మంది పిల్లలు, పెద్దలు, 110 కోట్లమంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారు. దీంతో ఎంతోమంది శారీరకంగా, మానసికంగా, సామాజికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. వినికిడి లోపాన్ని సరిదిద్దటానికి ఇప్పుడు మంచి చికిత్సలు, సాధనాలు అందుబాటులో ఉంటున్నాయి. సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే చాలావరకు ఇబ్బందుల పాలు కాకుండా చూసుకోవచ్చు. అందువల్ల వినికిడి లోపం గురించి తెలుసుకొని ఉండటం, అవగాహన కలిగుండటం ప్రతి ఒక్కరి బాధ్యత. పుట్టిన వెంటనే శ్రవణ పరీక్ష చేయటం ద్వారా సమస్యను ముందే గుర్తించే వీలుంది. అవసరమైన చికిత్స చేయటానికి వీలుంటుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే వినికిడి పరీక్ష చేయించాలి. ప్రతి బిడ్డకూ పుట్టగానే ఆటోఎకోస్టిక్ ఎమిషన్ పరీక్ష చేసి, వినికిడి సామర్థ్యాన్ని గుర్తించటం తప్పనిసరి. సమస్య 30 డెసిబెల్స్ కన్నా ఎక్కువ ఉంటే వినికిడిలోపం ముప్పు ఉందనే అర్థం. ఇలాంటి వారికి బ్రెయిన్‌స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ (బెరా) పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంత ఉందని తెలుసుకోవాల్సి ఉంటుంది. తీవ్రతను బట్టి చికిత్స తీరు తెన్నులను నిర్ధారిస్తారు. వినికిడి లోపాన్ని ముందే గుర్తించి వినికిడి సాధనాలను, కాక్లియార్ ఇంప్లాంట్లను అమర్చగలిగితే వీరిని అందరి పిల్లలా ఎదిగేలా చేయొచ్చు చక్కటి జీవితాన్ని అందించవచ్చు. వినికిడి లోపం ఒక మాదిరిగా ఉన్న పిల్లలకు వినికిడి సాధనాలు బాగా ఉపయోగ పడతాయి. ఇవి శబ్దాలు పెద్దగా వినిపించేలా చేస్తాయి. దీంతో బాగా వినిపిస్తుంది. అనంతరం పిల్లలకు స్పీచ్ థెరపీ చేయటం ద్వారా మాటలు బాగా వచ్చేలా చేయొచ్చు సమస్యను ఎంత త్వరగా గుర్తించి చికిత్స చేస్తే అంత త్వరగా మాటలు వస్తాయి. తీవ్రం, మరీ తీవ్ర సమస్య గలవారికి కాక్లియార్ ఇంప్లాంట్‌ను అమర్చాల్సి ఉంటుంది. వీరికి ఆడిటరీ వెర్బల్ థెరపీ కూడా అవసరం. శబ్దాలు వినిపించటం, అవి మెదడులో నిక్షిప్తమయ్యేలా చూడటం, తిరిగి మాట్లాడేలా చేయటం దీనిలోని ముఖ్యాంశం. దీన్ని కూడా వీలైనంత త్వరగానే చేయాలి. ఆలస్యమైనకొద్దీ మాటల స్పష్టత దెబ్బతినే ప్రమాదముంది. పెద్దవారిలో ఒక మాదిరి నుంచి మధ్యస్థంగా వినికిడి లోపం ఉన్న వారికి వినికిడి సాధనాలు బాగా ఉపయోగ పడతాయి. తీవ్రం నుంచి మరీ తీవ్ర వినికిడిలోపం గలవారికి కాక్లియార్ ఇంప్లాంట్ సర్జరీ ద్వారా వినగలిగేలా చేయవచ్చు. వయసుతో పాటు వచ్చే మార్పుల్లో ఎలాంటి తేడా కనిపించినా వినికిడి లోపాన్ని అనుమానించాల్సి ఉంటుంది. మళ్లీ మళ్లీ చెప్పమని అడుగుతుండటం, టీవీ సౌండ్ పెంచుతుండటం, చదువులో వెనకబడిపోతుండటం, ప్రవర్తన సమస్యలు కనిపిస్తుండటం, చెవిలో చీము కారుతుండటం, చెవి నొప్పితో జ్వరం వంటివి ఉన్నా వినికిడి లోపాన్ని అనుమానించాలి. వయసుతో పాటు వచ్చే చెవుడు (ప్రెస్‌బయోసిస్) 50, 55 ఏళ్ల వయసులో మొదలవుతుంటుంది. వీరికి మంద్ర స్వరాలు (లో టోన్స్) బాగానే వినిపిస్తాయి గానీ ఉచ్ఛ స్వరాలు (హై టోన్స్) సరిగా వినిపించవు. ప్రశాంత వాతావరణంలో మాటలు బాగానే వినిపిస్తాయి. చుట్టుపక్కల చప్పుళ్లు ఉన్నప్పుడు ఇబ్బంది పడతారు. మాటలు సరిగా వినిపించవు. టీవీ సౌండ్ పెద్దగా పెడుతుంటారు.. కొంచెం దూరం నుంచి కూడా పిలిస్తే పలకలేరు. ఇది కుటుంబ సభ్యులకు ఎక్కువగా ఇబ్బంది కలిగిస్తుంది. దీనికి మందులంటూ ఏవీ ఉండదు. సమస్య తీవ్రంగా ఉంటే వినికిడి సాధనాలు వాడుకోవాల్సి ఉంటుంది. సమస్య మరీ తీవ్రమైతే కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చాల్సి ఉంటుంది. చెవిలో చీము, కర్ణభేరికి రంధ్రం పడటం మూలంగా వినికిడి లోపం రావచ్చు. సాయుధ దళాలు, గని కార్మికులు, పోలీసు సిబ్బంది వంటి వారికి ఇలాంటి లోపం రావొచ్చు. ఇది పూర్తిగా నివారించుకో దగిన సమస్య. చెవిలో నూనె వంటివేమీ పోయొద్దు. చెవిలోంచి చీము, నీరు వంటివి వస్తుంటే నిర్లక్ష్యం చేయొద్దు. పనిచేసే చోట, చుట్టుపక్కల పెద్ద శబ్దాలు లేకుండా చూసుకోవాలి. పెద్ద శబ్దాలు వచ్చే చోట పనిచేసే వారు చెవులకు మఫ్స్ ధరించాలి. వినికిడిలోపం ఎక్కువగా గలవారికి వినికిడి సాధనాలు వాడుకోవాల్సి ఉంటుంది. ఎక్కువసేపు డీజేలు, పెద్ద వాల్యూమ్ సంగీతం వంటివి వినవద్దు. ఇయర్ ఫోన్స్ వాడకంతో వినికిడి శక్తి కోల్పోయే ప్రమాదమున్నది. ఒక్క వినికిడి లోపమే కాదు, మానసిక ఇబ్బందులు, అసహనం, జ్ఞాపకశక్తి కోల్పోవడం, నిద్రలేమి, తలనొప్పి వంటి అనేక సమస్యల బారిన పడుతున్నట్లు సర్వేల్లో తేలుతున్నది. భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరి 14న శబ్ద కాలుష్యం (నిబంధనలు– నియంత్రణ) చట్టం తీసుకు వచ్చింది. దానిప్రకారం పారిశ్రామిక ప్రాంతాల్లో పగటిపూట 75 డెసిబుల్స్, రాత్రి సమయాల్లో 70 డెసిబుల్స్ పరిమితి లోపే శబ్దం ఉండాలి. వాణిజ్య ప్రాంతాల్లో పగటిపూట 65 డీబీ, రాత్రి 55 డీబీకి మించిన శబ్దం ఉండరాదు. నివాస ప్రాంతాల్లో పగలు 55 డీబీ, రాత్రి 45 డీబీ పరిమితిలోపే శబ్దాలు ఉండాలి. నిశబ్ద ప్రాంతాల్లో పగలు 50డీబీ, రాత్రి 40డీబీ పరిమితి ఉండాలి. వైద్యశాలలు, విద్యా సంస్థలు, న్యాయస్థానాల వద్ద వాటికి వంద మీటర్ల దూరం వరకూ నిశ్శబ్ద జోన్లుగా ప్రభుత్వం తీర్మానించింది. ఇది కచ్చితంగా అమలు చేసే చర్యలు తీసుకోవాలి.

# అసమాన ప్రతిభాశాలి వెంకట సుబ్బన్న

కడప వెంకటసుబ్బన్న. తెలుగు సాహిత్యంలో అసమాన ప్రతిభాశాలి. అవధాన ప్రక్రియలో అందె వేసిన చేయి. సహస్రాధిక అవధాన కార్యక్రమ నిర్వహణా దురందరులు. అవధానాలు మాత్రమే కాక, పురాణ ప్రబందాలను అలవోకగా రచించిన సవ్యసాచి. సి.వి. సుబ్బన్న.(కడప వెంకటసుబ్బన్న) అద్భుతమైన ప్రతిభ, అనన్యసామాన్యమైన వ్యుత్పత్తి, అసాధారణమైన అభ్యాసం కలిగిన శతావధాని. వర్ణన, సమస్యాపూరణం, వ్యస్తాక్షరి, న్యస్తాక్షరి, నిషేధాక్షరి మొదలైనా ఏ అంశాన్నయినా అలవోకగా నిర్వహించగలిగిన సరస్వతీ పుత్రుడు. వెయ్యికి పైగా అవధానాలు నిర్వహించిన ఘనత ఆయనదే. సుబ్బన్న కడప జిల్లా ప్రొద్దుటూరు లో నవంబరు 12 , 1929 న కడప రంగమ్మ చెన్నప్ప దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ప్రొద్దుటూరులో, సెకండరీ విద్య అనీబిసెంట్ మునిసిపల్ హైస్కూలులో, ఇంటర్మీడియట్ మదనపల్లి అనీబిసెంట్ కళాశాలలో జరిగింది. తరువాత డిగ్రీ, ఎం.ఎ. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి పూర్తి చేశారు. కె.సుబ్బ రామప్ప పర్యవేక్షణలో అవధాన విద్య అనే విషయం పై పరిశోధనచేసి మైసూరు విశ్వవిద్యాలయం నుండి 1981లో పి.హెచ్.డి పట్టాను పొందారు. అదే సంవత్సరం అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేటుతో ఆయనను

సత్కరించారు. ఆంధ్ర దేశాన్ని అవధానాలతో ఉర్రూతలూపి, పద్యాన్ని పశువుల కాపరి దాకా తీసుకుపోయిన తిరుపతి వేంకటకవులు గ్రంథాలు రచించి తమ పద్యావిద్యా ప్రతిభను ప్రదర్శించినట్లే, సి.వి. సుబ్బన్న శతావధాని కూడా శతానేక అవధానాలు చేసి పదికి పైగా పద్య గ్రంథాలు రచించారు. సుబ్బన్న అనేక ప్రాంతాల్లో చేసిన అవధానాల్ని క్రోడీకరించి మూడు సంపుటాలుగా ముద్రించారు. ఆమూడింటిని కలిపి శతావధాన ప్రబంధం త్రిపుటిః పేరుతో బృహద్గ్రంథాన్ని ప్రచురించారు. శ్రీ భద్రాచల రామదాస ప్రబంధం, దివ్యలోచన ప్రబంధం (ధనుర్దాసు) భోజకువింద చరిత్రము, గోపవధూ కైవల్యము, త్రివేణి, దుర్భిక్షము, పల్లెపదాలు, కళావాహిని, తీయని త్రోవ, నైవేద్యము, అష్టావక్రుడు, పురందరదాసు, కుంతి, చెంచులక్ష్మి (నాటకం), శ్రీ వీరాంజనేయ శతకం, శ్రీకృష్ణశతకం, శ్రీ రామలింగేశ్వర శతకం, శ్రీ వేంకటేశ్వర శతకం అనే గ్రంథాల్ని రచించి ప్రచురించారు. అవధాన విద్యను గూర్చి ఆయన రచించిన సిద్ధాంత గ్రంథాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు ముద్రించారు.'శ్రీ వ్యాసవిలాస ప్రబంధము'ను డాఎసి.వి.సుబ్బన్న 2004లో మొదటి ముద్రణగా వెలువరించారు. తర్వాతి సంవత్సరమే ఇది



రెండవ ముద్రణకు నోచుకొని, అశేష ప్రజాదరణ పొందింది. అష్టాదశ పురాణాల రచనయే గాకుండా పంచమ వేదమైన భారత రచనకు నడుం బిగించి, మహావిష్ణువు అవతారమైన వ్యాసుని జీవిత పూర్వాపరాలను ప్రబంధంగా రచించడం ద్వారా ప్రతిభ తేట తెల్ల మయింది.

శ్రీ వ్యాసవిలాస ప్రబంధము'లో ఏడుఆశ్వాసాలలో... ప్రతి ఆశ్వాసంలోనూ కథను సక్రమంగా నడిపించటానికి, ఆయా సన్నివేశాలకు ప్రత్యేక శీర్షికలుంచటం, అరుంధతీ పాణి గ్రహణంతో ప్రథమాశ్వాసం ప్రారంభమై, తర్వాత పరాశరజననం, వసురాజు, శుక్తిమతి మత్స్యగంధి వృత్తాంతాలు, సద్యోగర్భంలో వ్యాసుడు మత్స్యగంధికి పరాశరునికి జన్మించటం, శంతనుడు గాంగేయుని భీష్మ ప్రతిజ్ఞ తదితర అంశాలను మూలాన్ని విభేదించకుండా రాయడం అద్భుత రచనా సృష్టికి, సామర్థ్యానికి తార్కాణం. 2007లో ప్రథమ ముద్రణగా వెలువరించిన ప్రబంధం 'భద్రాచల శ్రీరామదాస ప్రబంధము', భద్రాచల రామదాసుగా ప్రసిద్ధి పొందిన కంచెర్ల గోపన్న జీవిత చరిత్రను, ఆనాటి చారిత్రక విశేషాలను పద్య ప్రబంధంగా సుబ్బన్న రచించారు. సంస్కృత సమాస భూయిష్టంగా పద్యాన్ని ఎలా కూర్చారో, తేట తెలుగు పదాలతో పద్యాన్ని అలాగే భావం, విషయం, పటుత్వం తగ్గకుండా జేయగలిగిన గొప్ప ప్రతిభాశాలి. సుబ్బన్న. మొదటి అవధానం ప్రొద్దుటూరులో 1950వ సంవత్సరంలో శివరాత్రి పర్వదినం నాడు చేశారు. చివరి అవధానం 1997లో ఫిబ్రవరి 25వ తేదీన పేరాలలో చేశారు. ఈ మధ్య కాలంలో అంటే 47 సంవత్సరాల పాటు వెయ్యికి పైగా అష్ట, శతావధానాలు చేశారు. భారత దేశమంతా తిరిగి అవధాన ప్రతిభా సామర్థ్యాన్ని నిరూపించు కొన్నారు. షష్టిపూర్తి తర్వాత కూడా ధారణ తగ్గకుండా అవధానాలు చేసి అందరి మెప్పులు పొందిన సరస్వతీ పుత్రులు సుబ్బన్న శతావధాని.

సాహిత్య రంగంలో లబ్ధప్రతిష్ఠులైన దేవులపల్లి కృష్ణ శాస్త్రి, చెలమచెర్ల రంగాచార్యులు, కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, డా.దివాకర్ల వేంకటావధాని, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి , గంటిజోగి సోమయాజి, దీపాల పిచ్చయ్య శాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి , డా.పుట్టపర్తి నారాయణాచార్యులు, దాశరథి, డా.సి.నారాయణరెడ్డి, ఆరుద్ర వంటి వారెందరో పృచ్ఛకులుగా సుబ్బయ్య అవధానాలలో పృచ్ఛకులుగా వ్యవహరించిన గొప్పతనాన్ని మూట కట్టుకున్నారు. ప్రబంధ రచనలో, కవిత్వ పటుత్వ సంపదలో సాటిలేని మేటిగా పేరెన్నిక గన్నారు. పద్యానికి కాలం చెల్లిందను కొంటున్న కాలంలో, పెద్ద కావ్యాలకు ఆదరణ కరువు అవుతున్నది అనుకునే సమయంలో ఛందోబద్ధంగా అద్భుత ప్రబంధాల్ని రచించి సహృదయ పాఠకుల, శ్రోతల మన్ననలను పొందిన సి.వి.సుబ్బన్న శతావధాని ప్రజ్ఞ అనన్య సామాన్యం. అవధాన ప్రక్రియను తిరుపతి వేంకట కవులు కొప్పరపు సోదరుల తర్వాత విశేషంగా వ్యాప్తి చేసిన సాహితీవేత్తగా సుబ్బన్నకు పేరుంది.

1964లో గుర్రం జాషువా అధ్యక్షతన వీరికి భట్టిప్రోలులో కనకాభిషేకము, గజారోహణ మహోత్సవం జరిగింది. ఆయనకు పది పర్యాయాలు కనకాభిషేకం జరిగింది. 1965లో దీపాల పిచ్చయ్యశాస్త్రి అధ్యక్షతన బెజవాడ గోపాలరెడ్డిచే అవధాని ఎడమ కాలికి గండ పెండేరము తొడగ బడింది. 1981లో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం వారిచే గౌరవ డాక్టరేటు పొందారు. అనేక సన్మానాలు, సత్కారాలు పొందారు. విశాఖలోని లోక్ నాయక్ ఫౌండేషన్ అందించే విశిష్ట పురస్కారం, మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చేతుల మీదుగా పురస్కార గ్రహీతగా నిలిచారు. సరస్వతీ పుత్ర, అవధాని పితామహ బిరుదులు పొందారు. సుబ్బయ్య మార్చి 5, 2017న హైదరాబాదులో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాసను విడిచారు.

# విలక్షణ నటుడు కొంగర జగ్గయ్య

కొంగర జగ్గయ్య విలక్షణ నటుడు. ఎన్టీఆర్ ఏఎన్నార్ లతో పాటు, విశే ష ప్రేక్షకాదరణ, అశేష అభిమాను లను పొందిన నటుడు. ధరించిన పాత్ర ఏదైనా తన విలక్షణమైన నటనతో ఆ పాత్రకు ప్రాణప్రతిష్ట చేసి ఒక ప్రత్యేకతను, నిండు తనాన్ని, హుందా తనాన్ని సంతరిం ప జేసిన విశిష్ట వ్యక్తి జగ్గయ్య. జగ్గయ్య సినీ నటుడే కాదు ఒక రచయిత, సాహిత్యకారుడు, కళా వాచస్పతి, చిత్రకారుడు, పాత్రికే యుడు, సంపాదకుడు, రాజకీయ వేత్త. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో అనౌన్సర్. "ఆకాశవాణి... వార్తలు చదువుతుంది కొంగర జగ్గయ్య" అంటూ కంచు కంఠంతో ఆయన వార్తలు చదివిన సంగతి ఆనాటి శ్రోతలకు విదితమే. కొంగర జగ్గయ్య (డిసెంబర్ 31, 1928 – మార్చి 5, 2004) మాజీ పార్లమెంటు సభ్యుడు, ఆకాశ వాణిలో తొలితరం తెలుగు వార్తల చదువరి. సినిమాలలోను, అనేక నాటకాలలోను వేసిన పాత్రల ద్వారా ఆంధ్రులకు జగ్గయ్య సుపరిచితుడు. మేఘ గంభీరమైన ఆయన కంఠం కారణంగా "కంచు కంఠం" జగ్గయ్యగా, "కళా వాచస్ప తి"గా పేరు గాంచాడు. శివాజీ గణే శన్ నటించిన చిత్రాలు తెలుగులోకి అనువదించిన అన్ని సందర్భాల్లో జగ్గయ్యే కంఠం వినిపించేది. 'కళా వాచస్పతి' అనేది జగ్గయ్యకు ప్రదానం చేసిన బిరుదు కాదు. అది ఢిల్లీ లోని అంతర్జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఇచ్చిన గౌరవ డాక్టరేటు. స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఉద్యమ పోరాటంలో పాల్గొంటూ అజ్ఞాత వాసంలో తలదాల్చు కునేందుకు వచ్చిన అంతర్రాష్ట్ర సమర యోధు లకు తన ఇంటిలో ఆవాసం కల్పిం చిన దేశ భక్తుడు జగ్గయ్య.

జగ్గయ్య గుంటూరు జిల్లాలోని తెనాలికి సమీపంలో దుగ్గిరాల దగ్గర మోరంపూడి అనే గ్రామంలో, 1928, డిసెంబర్ 31 న ధనవం తుల కుటుంబంలో జన్మించాడు. 11 సంవత్సరాల పిన్న వయసులో రామాయణంలోని లవుడి పాత్రను బెంగాలీ రచయిత ద్విజేంద్రలాల్ రాయ్ వ్రాసిన సీత అనే ఒక హిందీ నాటకంలో పోషించాడు. గుంటూరు లోని ఆంధ్రా క్రిస్టియను కాలేజీలో ఎన్.టి.రామారావు, కొంగర జగ్గ య్య ఇద్దరు సహ విద్యార్థులు. వీళ్ళిద్దరూ కలిసి ఎన్నో నాటకాలు ప్రదర్శించారు. జగ్గయ్య మూడు సంవత్సరాల పాటు వరుసగా ఉత్తమ నటుడు పురస్కారం పొందాడు. ఇంటర్మీడియట్ తరువాత కొంత కాలం "దేశాభిమాని" అనే పత్రికలో ఉప సంపాదకుడిగానూ, ఆ తర్వాత "ఆంధ్రా రిపబ్లిక్" అనే ఆంగ్ల వారపత్రికకు సంపాదకుడి గానూ పనిచేశాడు. ఢిల్లీలో "ఆల్ ఇండియా రేడియో"లో మూడు సంవత్సరాల పాటు వార్తలు చదివే ఉద్యోగం చేసాడు. చిత్రకారుడు అడవి బాపిరాజు వద్ద చిత్రలేఖనం లో శిక్షణ పొందాడు.1950ల నుండి 1970ల వరకు తెలుగు చిత్ర పరిశ్రమకు ఎనలేని సేవ చేసాడు. జగ్గయ్య దాదాపు 500కు పైగా చిత్రాలలో, వంద సినిమాల్లో హీరోగా, మరో వంద సినిమాల్లో సహ కథానాయకుడిగా నటించాడు. రెండువందల చిత్రాల్లో క్యారక్టర్ నటుడుగా రాణించాడు. ఎన్.టి.రామారావుతో కలిసి విజయవాడలో రవి ఆర్ట్ థియేటర్ స్థాపించి ఎన్నో నాటకాలు వేసి పరిషత్తు పోటీలలో బహుమతులు గెలుచుకున్నాడు. బుచ్చిబాబు రాసిన దారిన పోయే దానయ్య నాటిక జగ్గయ్యకు పేరు తెచ్చి పెట్టింది. ఎన్.టి. రామారావు, జమున, సావిత్రి, గుమ్మడి, ముక్కామల వంటి నటీనటులతో రంగస్థలం మీద నటించిన జగ్గయ్య ఎందరు నటులకో మార్గదర్శకుడు. నటి సావిత్రి



నాట్యానికే పరిమితమైన ఆరోజుల్లో తను రచించిన 'బలిదానం' అనే నాటకం ద్వారా రంగస్థల నటిగా మార్చిన ఘనత జగ్గయ్యకు దక్కుతుంది.100కు పైగా సినిమాలలో డబ్బింగు చేసాడు. తమిళ చిత్రరంగ నటుడు శివాజీ గణేశన్ నటించిన తెలుగు సినిమాలలో జగ్గయ్యే గాత్రధారణ చేసేవాడు. అంతేకాదు తెలుగులోకి డబ్బింగు చేసిన జురాసిక్ పార్క్ అనే ఆంగ్ల చిత్రంలో రిచర్డ్ అట్టెంబరో పాత్రకు తన గాత్రాన్ని అరువు ఇచ్చాడు. అల్లూరి సీతారామరాజులో పోషించిన రూథర్ ఫర్డ్ పాత్ర ఆయన జీవితంలో మరపురానిది. ఆ సినిమా తీసే నాటికి రూథర్ ఫర్డ్ చరిత్ర మరచి పోయిన వ్యక్తి కాదు. రూథర్ ఫర్డ్ ఎలా ఉంటాడో, ఎలా ప్రవర్తించేవాడో తెలిసిన వాళ్ళు అప్పటికి చాలా ఉన్నారు. 1940 వరకు ప్రభుత్వ సర్వీసులో ఉన్నా డు. కృష్ణా జిల్లా, గుంటూరు, కడప తదితర ప్రాంతాల్లో పనిచేశాడు. వారిని కలిసి, జగ్గయ్య రూథర్ ఫర్డ్ ప్రవర్తన గురించి, మనస్తత్వం గురించి తెలుసు కున్నాడు.

రూథర్ ఫర్డ్ చాలా మంచి వ్యక్తి అని, సీతా రామరాజు అంటే ఆయనకు గౌరవం ఉండేదని తెలుసు కున్నాడు. అయితే రూథర్ ఫర్డ్ బ్రిటిష్ ప్రభుత్వానికి విధేయుడుగా, సేవకుడిగా అతను సీతారామ రాజును పట్టుకోక తప్పని స్థితి గురించి అవగాహన కలిగాక, జగ్గయ్య చిత్ర రచయిత మహారథిని కలిసి ఆ పాత్రను రొటీన్ విలన్ లా కాకుండా విధి నిర్వహణకు బద్ధుడై ఉండే హుందా అయిన వ్యక్తిలా మార్చి వ్రాయాలని కోరాడు. అలా ఆ పాత్ర చిత్రణ మార్చడంతో ఆ పాత్ర నిలబడడంతో బాటు సీతా రామరాజు పాత్ర మరింతగా హిట్ అయింది. ఆ సినిమా చూశాక పి.వి.నరసింహారావు జగ్గయ్యకు ఫోన్ చేసి "మీ పాత్ర పోషణ అద్భుతం." అని ప్రశంసించారట.1967లో నాలుగవ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో ఒంగోలు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, 80 వేల ఓట్ల మెజారిటీతో గెలిచాడు. లోక్ సభకు ఎన్నికైన తొలి దక్షినాది, తొలి భారతీయ నటుడు జగ్గయ్య కావడం విశేషం. 1930లో గాంధీజీ నాయకత్వంలో జరిగిన సహాయ నిరాకరణోద్యమం నేపథ్యంలో డాన్సులు, డ్యుయెట్ల వంటి ఆకర్షణలు లేకుండా "పదండి ముందుకు" తీశారు. ఈ తొలి రాజకీయ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం 50,000 రూపాయల పురస్కారాన్ని ఇచ్చింది.

ఈ సినిమా రష్యాలో తాష్కెంట్ ఫిల్మ్ ఫెస్టివల్ తో బాటు మరికొన్ని నగరాల్లో ప్రదర్శితమైంది. సంభాషణలతో బాటు చిత్రం చివర్లో వచ్చే 'మంచికి కాలం తీరిందా' అనే పాటను కూడా జగ్గయ్యే వ్రాశాడు. ఇది మహమ్మద్ రఫీ పాడిన తొలి తెలుగు పాట. కృష్ణ ఒక చిన్న పాత్ర చేశాడు. మోహన్ బాబు నిర్మించిన 'కుంతీ పుత్రుడు' లో జగ్గయ్య చివరిసారిగా నటించారు. నోబెల్ పురస్కారము అందుకున్న రవీంద్రుని గీతాంజలిని "రవీంద్ర గీతా" అనే పేరుతో తెలుగులోకి అనువదించాడు. గీతాంజలికి ఇది తొలి తెలుగు అనువాదం. రవీంద్ర నాథ ఠాగూరు రాసిన నాటకం "సాక్రిఫైస్"ను తెలుగులోకి "బలిదానం" అనే పేరుతో అనువదించాడు. భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన "పద్మభూషణ్" తో సత్కరించింది. ఢిల్లీ లోని సంస్కృత విశ్వ విద్యా లయం "కళా వాచస్పతి"అనే బిరు దుతో జగ్గయ్యను సత్కరించింది. తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ "డాక్టరేటు"తో సత్కరించింది. తమిళనాడు ప్రభుత్వం "కలైమా మణి" బిరుదు నిచ్చింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కరించింది. 2004, మార్చి 5 న 76 సంవత్సరాల వయసులో చెన్నైలో గుండెపోటుతో జగ్గయ్య మరణించాడు.

http://vaasthavanestham.com
# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో – వాస్తవం పక్కా...



## స్థానిక వార్తలు

## ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**వాస్తవ నేస్తం,పటాన్చెరువు:** జిన్నారం మండలంలోని జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోనీ తాంబేలు గుట్ట పైన నూతనంగా నిర్మాణిస్తున్నటువంటి జీవనజ్యోతి శివాలయానికి స్థలం కేటాయించమని సంగారెడ్డి జిల్లా కలెక్టరను గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే దివంగత చిలుముల విట్టల్ రెడ్డి, జిన్నారం మండల మొట్ట మొదటి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పడకంటి వెంకటేశం గుప్తా విగ్రహాల ఏర్పాటును ఎమ్మార్వో కార్యక్రమం కాంపౌండ్ వాల్ ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయుటకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారిని అనుమతి కోరారు. ఈ కార్యక్రమంలో జిన్నారం కోదండరామస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బురెడ్డి గారి భోజి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లక్కి రెడ్డి గారి సింహ రెడ్డి, బిజెపి నాయకులు వంగేటి రాజి రెడ్డి, జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, మరియు మద్రి నర్సింహారెడ్డి, గవిండ్ల రంగారెడ్డి, బండి మహేందర్ గౌడ్, పాల్గొన్నారు.

## మంగంపేట పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**హాజరైన ఉపాధ్యాయులు**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం మండలంలోని మంగంపేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మంగంపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-2011 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థి ఊట్ల జింకల మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయులు మాణిక్ రెడ్డి, శివారెడ్డి, ఇస్మాయిల్, తారా సింగ్, అర్జున్, మురళి, భరణి, శకుంతల, విజయ, శారద, హరిప్రియ, తదితరులు ముఖ్య అతితులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు ఉన్నతంగా ఎదిగినప్పుడే ప్రతి గురు అనంద పడతాడాని విద్యార్థులను ప్రయోజకులను చేసి మంచి భాటలో నడిచి సమాజంలో పేరు ప్రఖ్యాతులు గాంచినప్పుడు ఉపాధ్యాయుల ఆత్మ గౌరవం మరింత పెరుగుతుందన్నారు. అనంతరం, ఉపాధ్యాయులను, విధ్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జింకల మధు, సాయిరాం, శ్రీకాంత్, యాదగిరి, సంజీవ,మల్లేష్,దత్తాత్రేయ శోభ,భాగ్య, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు ముదిరాజ్ ను మల్లన్న జాతరకు ఆహ్వానించిన ఉట్ల యాదవ సంఘం సభ్యులు



వాస్తవ నేస్తం,పటాన్చెరు: జిన్నారం మండలం ఊట్ల గ్రామా మల్లన్న జాతరకు ముఖ్యఅతిగా రావాలని ఉట్ల యాదవ సంఘం సభ్యులు ఆహ్వానించారు. జాతర కార్యక్రమానికి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు జుర్రు శ్రీశైలం యాదవ్, వనం మల్లేష్ యాదవ్, జుర్రు పర్వతాల యాదవ్, బత్తుల సత్యనారాయణ, వనం లక్ష్మణ్ యాదవ్, బత్తుల మహేష్ యాదవ్, వనం నరసింహులు యాదవ్, కాంగ్రెస్ నాయకులు మన్నే రఘు, వీరబోయిన సాయికుమార్, చింతలచెరువు బిక్షపతి, సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువకునికి ఆర్థిక సహాయం అందజేత



**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికీ చెందిన వద్దే సాయినాథ్ అనే యువకుడు గత కొన్ని నెలలుగా ఒక రకమైన చర్మ వ్యాధితో బాధపడంతో నిజామాబాద్ లోని ఒక ప్రవైట్ హాస్పిటల్ లో ట్రీట్ మెంట్ తీసుకున్నాడు. వద్దే సాయినాథ్ ది నిరుపేద కుటుంబం అవడంతో ట్రీట్మెంట్ కొరకు డబ్బులు లేక ఇబ్బందులు పడడంతో అదే గ్రామానికి చెందిన సీతాలే రమేష్ పలువురు దాతల సహాయంతో రూ.30 వేలు సేకరించి వద్దే సాయినాథ్ కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

# జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా పని చేయాలి

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు**

**– ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధి పత్రికలు: ఎంపీడీఓ లకావత్ రాజు**



**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంక్ ఫస్ట్ ఫ్లోర్ నందు నూతనంగా ఏర్పాటు చేయబడిన బోనకల్ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సోమవారం ఎంపీడీఓ లకావత్ రాజు, ఎస్సై కడగండ్ల మధుబాబు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు పల్లా కొండలరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మాజీ జెడ్పీటిసి బానోత్ కొండా,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు,టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,వైఎస్ఆర్టిపి మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి,డిసిసిబి బ్యాంక్ మేనేజర్ లు పాల్గొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి జర్నలిజం అని, జర్నలిస్టులు వాస్తవాలను వెల్లడించాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. మండలంలో పనిచేసే జర్నలిస్టులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని తెలిపారు. తదుపరి పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజల దృష్టికి ప్రజల అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేది జర్నలిస్టులు అని కొనియాడారు. సీనియర్ పాత్రికేయులు పల్లా కొండలరావు మాట్లాడుతూ.. జర్నలిజం అంటే అవినీతి, అన్యాయాన్ని వెలికితీసే వాచ్ డాగ్ అని అభివర్ణించారు. జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా పని చేయాలని అన్నారు. ప్రజలకూ ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తు ప్రజల మన్నలను పొందాలని సూచించారు. పరిశోధనాత్మక జర్నలిజం మాయమవుతోందని, ప్రజల సమస్యలకు చోటు లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ.. ప్రింట్ మీడియా ప్రతినిధులు వాస్తవాలను ప్రజలకు అందించి ప్రజల మన్నలను పొందాలని ఆకాంక్షించారు. జర్నలిజం కత్తిమీద సాములాంటిదని జర్నలిస్టులు ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా నిలవాలని మాజీ జెడ్పీటిసీ భానోత్ కొండా అన్నారు.సీనియర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు నూతనంగా ఏర్పడిన బోనకల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యల కోసం పనిచేయాలని సూచించారు.టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధి పత్రికలని,మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ పత్రిక సేవలు అమోఘమని కొనియాడారు.ప్రజా సమస్యలను ఎప్పటిక ప్పుడు ప్రభుత్వం వద్దకు,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళుతూ ప్రజల మన్నలను పొందాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు అన్నారు.చిన్న పెద్ద పత్రికలంటూ ఏమీ తేడా లేవని నిజాన్ని నిగ్గు తేల్చే వారే నిజమైన పాత్రికేయులని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎంగిరి అన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ మండల కేంద్రంలో మొట్టమొదటి సారిగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించడం శుభ పరిణామం అని రానున్న రోజుల్లో ప్రజా సమస్యలే మా గళంగా ప్రజలకు ప్రభుత్వానికి వారాధిలా పని చేస్తూ పత్రికా రంగంలో నూతన ఒరవడిని తీసుకొస్తామని అన్నారు.రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్,వైఎస్ఆర్టీపీ మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి,ఏసూపోగు హేమూన్, శ్రీపాటీ నాగరాజు, కేవీపీస్ నాయకులు ఎసుపోగు బాబు,రైతు సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు,ఎస్టి సెల్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ కార్యదర్శి భూక్యా శ్రీను,ఉపాధ్యక్షులు మందా సత్యనందం, యార్లగడ్డ శ్రీనివాసరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, ట్రెజరీ షేక్ బాజీ షరీఫ్,సహాయ కార్యదర్శి యంగళ గౌతం,ఆర్గనైజింగ్ సెక్రటరీ మర్సకట్ల సంజీవరావు,సభ్యులు యంగల అమరయ్య షేక్ పెంటు సాహెబ్ షేక్,మదర్ సాహెబ్,మాగీ ముఖేష్,నాగటి రాజశేఖర్,తగరం రమేష్, దారెల్లి రాకేష్, కొణతాపల్లి నాగేశ్వరరావు,వివి బ్రహ్మాంజనేయులు ఉన్నారు.

## పోచరాం కు చెజారుతున్న బలం.?



**ఒక్కొక్కరిగా పార్టీని వీడుతున్న ముఖ్య నేతలు**

**వాస్తవ నేస్తం,కోటగిరి:** భాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోటగా ఉంది. నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి, మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కి నియోజకవర్గంలో తన బలం చేజారుతూనే చెప్పవచ్చు. 40 సంవత్సరాల నుండి పోచారం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పని చేసిన ముఖ్య నాయకులంతా ఒక్కొక్కరిగా పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వ ర్యంలో హస్తం గూటికి చేరారు. అందులో భాగంగా పోతంగల్ మండలంలోని పన్నెండు గ్రామాన్ని చెందిన సుమారు మూడు వందల మంది కార్యకర్తలు చేరిక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి హాజరై వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం అనంత రం తిరుగు ప్రయాణంలో మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, కోటగిరి మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొల్లూర్ కిషోర్ ఇంటికి వెళ్లి తేనిటీ విందు స్వీకరించడంపై పోచారం శ్రీనివాస్ రెడ్డి మరో ముఖ్య అనుచరుడు రేపు మాపో బిఆర్ఎస్ పార్టీని విడి హస్తం గూటికి చేరుతున్న తేటతెల్లమైంది.

## వృధా నుండి ఆదాయం వైపు అడుగులు

**– పసుపు ఆకు నుంచి నూనె తీసే యంత్రం ప్రారంభం**

**– మహిళా సంఘం సభ్యుల ఆర్థిక అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన ఐసిఐసిఐ ఫౌండేషన్**





**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** వృధాగా పడేసే పసుపు ఆకు నుండి నూనెను తీస్తూ ఆదాయం వైపు అడుగులు వేయడంతో మహిళా సంఘం సభ్యులకు ఉపాధి దొరుకుతుంది అని పలువురు ప్రముఖులు అన్నారు. మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసుపు ఆకు నుంచి నూనె తీసే సోమవారం యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలంగాణ లోనే మొట్ట మొదటి పసుపు ఆకు నుండి నూనె తీసే వ్యాపారాన్ని మణికంట మహిళా సంఘం సభ్యుల ద్వారా గుమ్మిర్యాల్ గ్రామంలో ప్రారంభించడం శుభసూచికమన్నారు. యంత్రం ఖరీదు మొత్తం రూ.15లక్షలు అని అన్నారు. ఒక్క టన్ను ఆకులను ప్రాసెస్ చేయడం ద్వారా తొమ్మిది లీటర్ల పసుపు ఆకునూనె వస్తుంది అని అన్నారు. పసుపు ఆకు నూనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని తద్వారా మహిళా సంఘం సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. విన్నత ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఐసిఐసిఐ ఫౌండేషన్ సభ్యులకు మహిళా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐఎంఏపీ సైంటిస్ట్ ఇన్చార్జి కిరణ్, కోటేశ్వర్, సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ శ్రీనివాస్, నిజామాబాద్ స్పైస్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ సుందేరేశన్, కమ్మర్ పల్లి పసుపు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మహేందర్, ఏర్గట్ల ఎమ్మార్వో యూసుఫ్, గుమ్మిర్యాల్ మాజీ సర్పంచ్ రాజారెడ్డి, ఏపీఎం శ్యామ్, ఐసీఐసీఐ ఫౌండేషన్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ బుక్య రాజేష్, బక్కి అఖిల, సీఎఫ్ చవులమద్ది రాజేష్, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రేచిని గ్రామ పంచాయతీలో గృహజ్యోతిలోని 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు బస్సు ఉచిత ప్రయాణం, అరోగ్యశ్రీ 10 లక్షల వరకు వర్తింపు, మహాలక్ష్మి పథకంలోని రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే అమలు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే మిగత గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంతోష్, మాజీ సర్పంచ్ దుర్గుబాయి, నాయకులు ఆనంద్, శ్రీనివాస్, శ్రీకాంత్, భాస్కర్ గౌడ్, మల్లేష్, రవితేజ, మధు, కృష్ణ, గణేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు గ్లాసుల పంపిణీ



**వాస్తవ నేస్తం,ముథోల్:** మండల కేంద్రమైన ముథోల్లోని గాంధీ చౌక్-లో గల అంగన్వాడీ కేంద్రంలో రాహుల్- నిఖిత దంపతుల కూతురు శ్రీజ జన్మదినాన్ని పురస్కరించుకొని చిన్నారులకు గ్లాసులను పంపిణీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోనే కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. చిన్నారులతో తన కూతురు పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తన వంతు బాధ్యతగా వృధా ఖర్చులు చేయకుండా అంగన్వాడీలోని 20 మంది చిన్నారులకు త్రాగునీటి కోసం గ్లాసులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనిల, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు

**ఆర్డిఓ కోమల్ రెడ్డి**



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి అన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల కోసం గ్రామాల్లో ప్రభుత్వ భూమిని కేటాయించడం జరుగుతుందని, అలాంటి భూమిని ఆక్రమిస్తే భవిష్యత్తులో అభివృద్ధి పనులు చేపట్టాలంటే స్థలం లభించక అభివృద్ధి కుంటుపడుతుందని సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వ భూమిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో గత కొంతకాలంగా గ్రామంలోని ప్రభుత్వ భూమి విషయంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు, వేరొక వర్గానికి చెందిన కమిటీ సభ్యుల మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి వెళ్లడంతోసోమవారం భైంసా ఆర్డిఓ లోకేశ్వరం తహసీల్దార్ మోతీ రామ్ తో కలిసి వివాదాస్పద స్థలాన్ని పరిశీలించి, ఆ స్థలంలోకి ఇరు వర్గాల వారు ప్రభుత్వ అనుమతి లేనిది వెళ్ళకూడదని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అమ్మా... నీకు థ్యాంక్స్

**గాంధీనగర్ :** అనంత్ అంబానీ.. ముఖేష్ అంబానీ చిన్న కొడుకు. ఆయన కంపెనీలలో ఒక డైరెక్టర్. వంతారా అనే జంతు సంరక్షణ కేంద్రానికి ఓనర్.. త్వరలో రాధిక మర్చంట్ కు కాబోయే భర్త.. ప్రస్తుతం మూడు రోజుల ముందస్తు పెళ్లి వేడుకల్లో సందడి చేస్తున్నాడు. అలాంటి అనంత్ చూడ్డానికి భారీగా ఉంటాడు. గతంలో బరువు తగ్గినప్పటికీ.. అతడి అనారోగ్య పరిస్థితుల వల్ల మళ్లీ పెరిగాడు. అతడు ఆగర్భ శ్రీమంతుడి కొడుకు కాబట్టి ఎలా ఉన్నా చల్తానే.. కానీ ఆనంత్ భారీ కాయుడే కావచ్చు. అతడి మనసు మాత్రం వెన్న.. ఇటీవల వంతారా ఏర్పాటుకు ముందు ఎలాంటి పరిస్థితులను తాను ఎదుర్కొన్నాడో చెప్పినప్పుడు దేశం మొత్తం ఫిదా అయింది. ఇప్పుడు మూడు రోజుల ముందస్తు పెళ్లి వేడుకల్లో అతడు చేసిన వ్యాఖ్యలు ముఖేష్ అంబానీ ని కన్నీరు పెట్టించాయి.జామ్ నగర్ లో ముకేశ్ అంబానీ చిన్న కొడుకు అనంత్ అంబానీ మూడు రోజుల ముందస్తు పెళ్లి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దేశ విదేశాల నుంచి ప్రముఖులు హాజరైన ఈ వేడుక అత్యంత వైభవంగా జరుగుతోంది. ఇంత సందడిగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో అనంత్ అంబానీ మాట్లాడిన మాటలతో ముకేశ్ అంబానీ ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యాడు. "నా కుటుంబం నన్ను చాలా ప్రత్యేకంగా చూసింది. నాకు ప్రత్యేకమైన స్థానం కల్పించింది. నేను ఆగర్భ శ్రీమంతుడైన కొడుకునైనప్పటికీ.. నా జీవితం పూల పాన్పు కాదు. ఎన్నో ఇబ్బందులు పడ్డాను. చిన్నప్పటి నుంచి అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నాను. జీవితం మొత్తం నాకు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. అలాంటి సమయంలో నాకు జన్మనిచ్చిన మా అమ్మానాన్న అండగా ఉన్నారు. నేను ఇబ్బంది పడకుండా ఏమేం చేయాలో అవన్నీ సమకూర్చారు. ఇవన్నీ ఇంతలా జరుగుతున్నాయి అంటే దానికి మా అమ్మ కారణం. ఆమె గత కొద్ది రోజులుగా రోజుకు 18 గంటల పాటు పనిచేస్తోంది. అమ్మా నాకు ఇవన్నీ చేసినందుకు నీకు థాంక్స్" అంటూ అనంత్ వ్యాఖ్యానించాడు.రాధిక తన భార్యగా రావడాన్ని తన అదృష్టంగా అనంత్ పేర్కొన్నాడు. అనంత్ మాట్లాడుతున్నంత సేపు ముఖేష్ అంబానీ భావోద్వేగానికి గురయ్యారు. కన్నీళ్లు వస్తుంటే ఆపుకోలేకపోయారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. దీని చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.. అనంత్ అంబానికి ఉన్న అనారోగ్య సమస్యల నేపథ్యంలో అతని కుటుంబం అండగా నిలిచిందని కొనియాడారు. డబ్బున్నంతమాత్రాన కష్టాలు ఉండవని అందరూ అనుకుంటారని.. కానీ దానికి అనంత్ జీవితమే ఒక ఉదాహరణ అని వారు చెబుతున్నారు

## మార్ఫింగ్ ఫోటోలతో గులాబీ దళం

**హైదరాబాద్ :** మరో వారం పది రోజుల్లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రావడం ఖాయం. బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి అన్నింటికన్నా ముందు ఉంది. కాంగ్రెస్ పొత్తులపై కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మాత్రం అభ్యర్థుల కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక దశాబ్దం కాలంగా ఎన్నికల్లో సోషల్ మీడియా కీలకపాత్ర పోషిస్తోంది. మోదీ ప్రధాని అయిన నాటి నుంచి సోషల్ మీడియా ప్రాధాన్యం బాగా పెరిగింది. అందుకే దేశంలో అన్ని పార్టీలకంటే బలంగా బీజేపీ సోషల్ మీడియా ఉంటుంది. మొన్నటి వరకు తెలంగాణలో బీఆర్ఎస్ సోషల్ మీడియా స్ట్రాంగ్‌గా ఉండేది. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమితో నేతలు డీలా పడ్డారు. అదే విధంగా సోషల్ మీడియా కూడా దారి తప్పుతోంది. మార్ఫింగ్ ఫొటోలతో టీడీపీ నేతలను టార్గెట్ చేయడం చూస్తుంటే.. అసలు ఏం జరుగుతోంది అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాల్సిన బీఆర్ఎస్ సోషల్ మీడియా తెలుగు దేశం పార్టీతో గొడవలు పెట్టుకోవడం ద్వారా టైంపాస్ చేస్తోంది.మొన్నటి వరకు విపక్షాలకు చుక్కలు చూపించిన బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇప్పుడు అధికార కాంగ్రెస్‌కు భయపడుతున్నట్లు కనిపిస్తోంది. ఫేక్ న్యూస్ పోస్టు చేస్తే చర్యలు తీసుకునే అవకాశం ఉండడంతో ఏది పోస్టు చేయాలో తెలియక బీఆర్ఎస్ సోషల్ మీడియా మార్ఫింగ్ పోస్టులు పెడుతూ అభాసుపాలవుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా టీడీపీ విషయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అతిగా స్పందించింది. దీంతో ఆంధ్రా సెటిలర్స్ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. ఫలితంగా కాంగ్రెస్ లాభపడింది.సోషల్ మీడియా ఇప్పుడు అన్ని పార్టీలకు కీలకంగా మారింది. కానీ, బీఆర్ఎస్ సోషల్ మీడియా పార్టీకి పనికొచ్చే విషయాలకన్నా, పనికిరాని అంశాలపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నట్లు కనిపిస్తోంది. మార్ఫింగ్‌లు వేసుకుంటూ టైంపాస్ చేస్తోంది. అధికార పార్టీతో కాకుండా పొరుగు రాష్ట్రం పార్టీలతో గొడవలు పడుతోంది. కాంగ్రెస్ సోషల్ మీడియా బలహీనంగా ఉన్నా.. పోస్టు చేసే అంశాలతో బలంగా ముద్ర వేస్తోంది.

# హాట్ టాపిక్‌గా మాధవీలత

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల తరువాత ఓ పేరు మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అవుతోంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానంపై ఫోకస్ చేస్తోన్న బీజేపీ.. అక్కడి నుంచి ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీపై ఓ మహిళను బరిలో నిలుపుతున్నారు. డాక్టర్ మాధవి లత ను హైదరాబాద్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయించి, ఎంఐఎం కంచుకోటను బద్ధలుకొట్టాలని బీజేపీ పెద్దలు భావిస్తున్నారు. ఓ అగ్రనేతను కాకుండా మహిళా నేత మాధవి లతకు హైదరాబాద్ స్థానం నుంచి ఛాన్స్ ఇవ్వడంతో ఎవరీమే అని చర్చ జరుగుతోంది. కొంపెల్ల మాధవీ లత కోఠిలోని మహిళా కళాశాల లో రాజనీతి శాస్త్రంలో ఎంఏ చదివారు. డాక్టర్ కొంపెల్ల మాధవీ లత విరించి హాస్పిటల్స్ చైర్‌పర్సన్ గా సేవలు అందిస్తున్నారు. ఆమె ఒక ప్రొఫెషనల్ భరత నాట్యం డాన్సర్. తన పిల్లలకు హోమ్‌స్కూల్‌కు ఎంచుకున్నట్లు ఆమె చెబుతుండేవారు. ఆమె లోపాముద్ర ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు. దాంతోపాటు మాధవీ లత లతామా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలుగా ప్రసిద్ధి. హైదరాబాద్‌లోని తన లోపాముద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాల్లో పలు ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆహార పంపిణీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా హింధూ ధర్మం, హిందూ సాంప్రదాయాలపై ఆమె



మాట్లాడే మాటలు, ఇచ్చే ప్రసంగాలో ఎందరినో ఆకట్టుకున్నాయి. హైందవ సంస్కృతి, సాంప్రదాయాలపై ఆమె చేసే వ్యాఖ్యలు తరచుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఎన్‌ఎసీసీ క్యాడెట్‌గా, క్లాసికల్ మ్యూజికల్ సింగర్‌గా సైతం మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఎంఐఎం కంచుకోట పాతబస్తీలో తరుచూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టేవారు. ప్రధాని మోదీ నాయకత్వం, బీజేపీ విధానాలకు ఆకర్షితురాలై మాధవీ లత బీజేపీలో చేరారు. పాతబస్తీలో ఏమైనా సమస్యలు వస్తే, వాటికి పరిష్కారం చూపించేవారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలకు ఆమె కౌంటర్ ఇచ్చేవారు. బీజేపీ ప్రతినిధిగా అసదుద్దీన్ విధానాలను తనదైన శైలిలో వ్యతిరేకించడంతో పార్టీ అధిష్టానం దృష్టిలో పడ్డారు. గతంలో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగిన బీజేపీ నేతలు రెండో స్థానంలో నిలిచారు కానీ విజయాన్ని మాత్రం అందుకోలేకపోయారు. తెలంగాణలో ఎంఐఎం గెలిచే ఒక్క ఎంపీ స్థానం హైదరాబాద్. ప్రస్తుత ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ 2004 నుంచి వరుస ఎన్నికల్లో విజయం సాధిస్తున్నారు. 2009, 2014, 2019 నాలుగు వరుస లోక్ సభ ఎన్నికల్లో నెగ్గుతూ వస్తున్నారు. అసదుద్దీన్ కు ముందు ఆయన తండ్రి సలావుద్దీన్ ఒవైసీ 1984 నుంచి 2004 వరకు రెండు దశాబ్దాలపాటు పలుమార్లు ఎంపీగా గెలుపొందారు. అంటే హైదరాబాద్ సీటు 1984 నుంచి నాలుగు దశాబ్దాలుగా ఒవైసీల అడ్డా. ఈసారి ఎలాగైనా ఎంఐఎంకు చెక్ పెట్టి, విజయం సాధించాలని భావిస్తున్న బీజేపీ అధిష్టానం అనూహ్యంగా మాధవీ లతకు ఛాన్స్ ఇచ్చింది. ఎంతో ఆస్తి ఉన్నా సాధారణ జీవితమే తనకు ఇష్టమని చెప్పే మాధవీ లత ఆధ్యాత్మిక విషయాలు, సంస్కృతి, సాంప్రదాయాలపై తన అభిప్రాయాల్ని నిర్మోహమాటంగా చెబుతుంటారు. అసదుద్దీన్ పైనే పోటీకి నిలపడంతో మాధవీ లత మరోసారి హాట్ టాపిక్ అయ్యారు.

# ఢిల్లీతరహాలో హైదరాబాద్ కార్పొరేషన్

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది తెలంగాణ ప్రభుత్వం. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని చూస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన రోజు నుంచే సంచలన నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు అలాగే మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుంది. హెచ్‌ఎండిఏ పరిధిలోని ప్రాంతాలన్నీ కలిపి ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం లేదా నాలుగు వైపులా నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కార్ ఆలోచిస్తుంది. ప్రస్తుతం హెచ్‌ఎండిఏ పరిధిలో గ్రేటర్ హైదరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు అలాగే 30 మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటన్నిటిని కలిపి హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన. ఇలా సాధ్యం కానీ పరిస్థితిలో నాలుగు వైపులా ఈస్ట్, వెస్ట్ ,నార్త్ ,సౌత్ పేరిట నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేసే ప్రతిపాదనల పైన తెలంగాణ ప్రభుత్వం ఆలోచనలు చేస్తుంది మరోవైపు కొత్తగా ఏర్పాటు చేసే కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లను జనాభా ప్రతిపదికన ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. అన్ని డివిజన్లో సమానంగా జనాభా ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గం సరిహద్దులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటుగా కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ లకు అసమానత నిధులు




అందుతున్నాయని విమర్శలు ఉన్నాయి. కొన్ని డివిజన్లో లక్ష మంది జనాభా ఉండగా మరికొన్ని చోట్ల కేవలం 30 వేల మంది వరకే ఉంటున్నారు.ఈ నేపథ్యంలో మౌలిక వసతుల కల్పన కోసం కేటాయించి నిధులు అధిక జనాభా ఉన్న చోట,తక్కువ జనాభా ఉన్న చోట ఒకే తీరుగా కేటాయిస్తే కొన్ని ప్రాంతాలకు లాభం జరిగి కొన్ని ప్రాంతాలు నష్టపోతున్నాయని ప్రభుత్వం భావిస్తుందు. అందుకే సమానంగా జనాభా ఉండేలా డివిజన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. దీనివల్ల గ్రేటర్ హైదరాబాద్ సిటీని ఒకే తీరుగా అభివృద్ధి చేసేందుకు ఈ విలీనం ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తుంది.ఇకపోతే ఇప్పుడున్న కార్పొరేషన్ లో మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన వెంటనే వాటికి ప్రత్యేక అధికారులు నియమించాలని రేవంత్ సర్కార్ ఆదేశించినట్టు తెలుస్తుంది. ఆ తర్వాతే విలీన ప్రక్రియపై ముందుకు వెళ్లాలని మున్సిపల్ అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఇలా అయితే న్యాయపరమైన ఇబ్బందులు ఉండవు అని ప్రభుత్వం భావిస్తుంది.ఇదే సమయంలో ఢిల్లీ తరహా విధానాన్ని అవలంబించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుంది. ఢిల్లీలో గతంలో మూడు మున్సిపల్ కార్పొరేషన్ ఉండగా....రెండేళ్ల క్రితం వాటిని ఒకే కార్పొరేషన్ గా విలీనం చేశారు. ఆ విధానాన్ని ఇక్కడ కూడా అనుసరించేందుకు ప్రభుత్వం అధికారులతో సమాలోచనలు చేస్తుంది. ఈ నేపథ్యంలో అక్కడి విలీనం జరిగిన తీరు అందుకు అనుసరించిన విధానాలను మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి రివ్యూ మీటింగ్ లో రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

# కత్తిమీద సాములా ఎంపిక

**నిజామాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు భారీగా పోటీ పడుతున్నా.. నిజామాబాద్ జిల్లాలో మాత్రం రెండు ప్రధాన పార్టీలకు అభ్యర్థుల ఎంపిక కత్తి మీద సాములా మారింది. స్థానికులకే ఛాన్స్ ఇవ్వాలని క్యాడర్ కోరుతుంటే.. పార్టీ అధిష్టానాలు మాత్రం పక్క జిల్లా నేతల వైపు మొగ్గు చూపుతున్నాయి. ఫలితంగా ఆ జిల్లాలో అభ్యర్థుల ఎంపిక కాస్తా.. ఇందూరు వర్సెస్ జగిత్యాలగా మారింది. ఇంతకీ ఆ రెండు ప్రధాన పార్టీలేంటి ? ఇక్కడి నుంచి బరిలో దిగనున్న అభ్యర్థులెవరు తెలుసుకుందాం రండి. నిజామాబాద్ పార్ల మెంట్ ఎన్నికలను అన్ని పార్టీలు ఛాలెంజ్‌గా తీసుకున్నాయి. గెలుపే లక్ష్యంగా సాగుతున్న బీజేపీ.. ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించింది. అధికార కాంగ్రెస్ నుంచి ఒక్క ఛాన్స్ అంటూ అర డజను మంది క్యూకట్టినా పార్టీ పెద్దలు మాత్రం జగిత్యాల జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నారు.నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా జీవన్‌రెడ్డి పేరు దాదాపు ఖరారు కాగా.. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అయితే.. జీవన్‌రెడ్డికి నిజామాబాద్ జిల్లాతో అనుబంధం, అక్కడి నేతలతో సఖ్యత ఉన్నా.. లోకల్ క్యాడర్ మాత్రం మరో రకంగా ఆలోచిస్తోంది. పక్క జిల్లా అభ్యర్థిని బరిలో ఉంచితే లాభం కంటే నష్టం ఎక్కువ అని భావిస్తున్న వారు.. స్థానికుల్లోనే ఒకరికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని వ్యాఖ్యానిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి ఇలా ఉంటే.. బీఆర్ఎస్‌లో సీన్ మరోలా మారింది. గతంలో నిజామాబాద్ ఎంపీగా పనిచేసిన కవిత.. ఇప్పుడు పోటీకి నో చెబుతున్నారట. ఎమ్మెల్సీగా మరో నాలుగేళ్ల పదవీ కాలం ఉండటంతో ఎంపీ బరిలో ఉండేందుకు ఆమె సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. దీంతో గెలుపు గుర్రాల అన్వేషణ ప్రారంభించిన గులాబీ పార్టీ? బీసీ నేతగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను బరిలో దింపే ఆలోచన చేసింది. అయితే.. ఆయన కూడా పోటీ విషయంలో ఆలోచనలో పడటంతో జగిత్యాల జిల్లాకు



చెందిన ఎమ్మెల్సీ ఎల్.రమణను పోటీ చేయించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ రెండు పార్టీలు పక్క జిల్లాకు చెందిన ఇద్దరు నేతలను బరిలో దించాలని భావిస్తుండటంతో లోకల్ క్యాడర్‌లో కాస్త అయోమయం నెలకొంది. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా.. నిజామాబాద్ జిల్లాలో ఐదు, జగిత్యాల జిల్లాలో రెండు నియోజకవర్గాలున్నాయి.అయితే.. రెండు పార్టీలు స్థానిక నేతలను కాదని జగిత్యాల జిల్లాకు చెందిన నేతలను బరిలో దింపాలని చూస్తున్నాయి. పార్లమెంట్ పరిధిలో వీరు లోకల్ లీడర్లే అయినా.. జిల్లాలో మాత్రం నాన్ లోకల్ కావడం పార్టీలకు నష్టం కలిగిస్తుందని కిందిస్థాయి నేతలు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవేళ కాంగ్రెస్, బీఆర్ఎస్ అధిష్టానం అనుకున్నట్లుగా ఇద్దరు జగిత్యాల నేతలనే బరిలో దింపితే పాత ప్రత్యర్థుల మధ్య పోరు రసవత్తరంగా మారే అవకాశముంది. అటు జీవన్‌రెడ్డి, ఇటు ఎల్.రమణ ఇద్దరూ జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు సార్లు పోటీ పడితే.. ఇద్దరూ రెండుసార్ల చొప్పున విజయం సాధించారు. అయితే.. ఇద్దరు నాన్ లోకల్ లీడర్లు ప్రధానంగా మైనస్

http://vaasthavanestham.com
# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో – వాస్తవం పక్కా..



## స్థానిక వార్తలు

# పొంతన లేని జిడిపి లెక్కలు


## కేంద్రానికి పిఎస్‌యుల బంఫర్ డివిడెండ్



**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాలను ప్రయివేటు శక్తులకు తెగనమ్మడానికి ఎప్పుడూ ఆసక్తి చూపే బిజెపి సర్కార్ ఖాజానాకు అవే పిఎస్‌యులు ఊపిరిపోస్తున్నాయి. ఆ సంస్థలు అంచనాలు మించి రికార్డ్ స్థాయిల్లో డివిడెండ్‌లను అందిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023–24) తొలి 11 మాసాల్లో కేంద్ర ప్రభుత్వానికి విత్త యేతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు భారీ డివిడెండ్‌ను ప్రకటించాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ గణంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.51,556 కోట్ల డివిడెండ్‌ను అందించాయి. 2023–24లో విత్తయేతర పిఎస్‌యుల నుంచి రూ.50వేల కోట్ల డివిడెండ్ రావొచ్చని గత నెలలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రం అంచనా వేయగా.. అంతక్రితం తొలుత రూ.43,000 కోట్లు అందవచ్చని మోడీ సర్కార్ భావించింది. ఈ అంచనాలకు భిన్నంగా ఇప్పటికే అత్యధికంగా డివిడెండ్ ఆదాయాలు కేంద్రానికి చేరాయి.మరో నెల రోజుల్లో ఇంకా అనేక సంస్థలు డివిడెండ్‌ను ప్రకటించనున్నాయి. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి డివిడెండ్ రాబడి 55,000 కోట్లకు మించవచ్చు. విద్యుత్ వంటి వివిధ రంగాలలోని సిపిఎస్‌యులు బాగా పనిచేస్తున్నాయి." అని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022–23లో రూ.43వేల కోట్ల డివిడెండ్ అంచనా వేయగా.. రూ.59,533 కోట్లు ప్రకటించాయి. ఇంతక్రితం 2021–22లో రూ.46వేల కోట్లు అంచనా వేయగా రూ.59,294 కోట్లు, 2020–21 లో రూ.34,717 కోట్లు అంచనా వేయగా.. రూ.39,608 కోట్ల చొప్పున డివిడెండ్‌ను అందించాయి. ఒఎన్‌జిసి, గెయిల్, ఎన్‌టిపిసి, కోల్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐఆర్‌ఎఫ్‌సి, సెయిల్‌తో సహా సిపిఎస్‌ఇలు ఈ ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్‌లను అందించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాయి. మోడీ సర్కార్ బడ్జెట్‌లో అంచనా వేసిన దాని కంటే అధిక డివిడెండ్‌ను అందించి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నాయి. అయినా.. బిజెపి ప్రభుత్వం ఏడాదికేడాదికి పిఎస్‌యుల్లో వాటాల విక్రయాన్ని వేగవంతం చేయడం గమనార్హం.

## వడ్డీరేట్ల పెంపుతో టర్మ్ డిపాజిట్ల వైపు మొగ్గు

**న్యూఢిల్లీ :** బ్యాంకుల్లో వడ్డీ రేట్లు పెరిగిన నేపథ్యంలో ఖాతాదారులు టర్మ్ సేవింగ్స్ ప్లాన్ల వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం బ్యాంకు డిపాజిట్లలో వీటి వాటా 2023 మార్చిలో ఉన్న 57.2 శాతం నుంచి 2023 డిసెంబర్ నాటికి 60.3 శాతానికి పెరిగిందని ఆర్‌బీఐ తాజా వివరాలు వెల్లడిస్తున్నాయి.2023 ఏప్రిల్– డిసెంబర్ మధ్య పెరిగిన డిపాజిట్లలో టర్మ్ డిపాజిట్ల వాటానే 97.6 శాతంగా ఉంది. అదే సమయంలో కరెంట్ ఖాతా, సేవింగ్స్ ఖాతాల డిపాజిట్లు మాత్రం తగ్గాయి.ఏడు శాతం కంటే ఎక్కువ వడ్డీ రేటు కలిగిన టర్మ్ డిపాజిట్ల వాటా 2023 డిసెంబరులో మొత్తం టర్మ్ డిపాజిట్లలో 61.4 శాతానికి చేరింది. మార్చిలో ఇది 33.7 శాతంగా ఉంది. దాదాపు ఏడాది కాలంగా ఆర్‌బీఐ రెపోరేటును 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగిస్తోంది. చివరిసారి 2023 ఫిబ్రవరిలో 6.25 శాతం నుంచి 6.5 శాతానికి పెంచింది. 2022 నుంచి పలు దఫాల్లో దాదాపు 250 బేసిస్ పాయింట్లు పెంచిన విషయం తెలిసిందే. 2023 అక్టోబరు – డిసెంబరు మధ్య పెరిగిన టర్మ్ డిపాజిట్లలో మూడోవంతు రూ.లక్ష నుంచి రూ.1 కోటి మధ్య ఉన్నవేనని ఆర్‌బీఐ వెల్లడించింది. అంతక్రితం త్రైమాసికంలో ఈ వాటా 46.5 శాతంగా ఉంది. డిపాజిట్లలో మహిళా ఖాతాదారుల వాటా 2023 సెప్టెంబరులో 20.2 శాతంగా ఉండగా.. అది డిసెంబరు నాటికి 20.6 శాతానికి చేరింది. మరోవైపు డిసెంబరు డిపాజిట్లలో సీనియర్ సిటిజెన్స్ వాటా 20.1 శాతంగా ఉంది.



**న్యూఢిల్లీ :** మోడీ సర్కార్ విడుదల చేసిన జిడిపి గణంకాలకు వాస్తవ అంశాలకు అమాంతం పొంతన లేకుండా పోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో జిడిపి 8.4 శాతం పెరిగిందని ఎన్‌ఎస్‌ఒ గణంకాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ లెక్కలు గృహ వినియోగం, ఆదాయ పరిస్థితి వాస్తవికతకు విరుద్ధంగా ఉన్నాయి. గడిచిన నాలుగేళ్లలో వాస్తవ ఆదాయాల్లో కేవలం 3 శాతం మాత్రమే పెరుగుదల ఉందని 11 ఏళ్ల తర్వాత జాతీయ వ్యయ సర్వే (2022–23) విడుదల చేసిన లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్‌ఎఫ్‌ఎస్)లో పేర్కొంది. అనేక వినియోగదారుల ఉత్పత్తుల కంపెనీలు డిమాండ్ కొరతను ఎదుర్కొంటున్నాయి. దిగుమతుల్లోనూ భారీ తగ్గుదల, వ్యయాల్లో తగ్గుదలను సూచిస్తున్నాయి. 2023 డిసెంబర్ త్రైమాసికంలో దిగుమతులు 22 శాతం పతనం కాగా.. ఎగుమతుల్లో స్వల్పంగా 0.9 శాతం పెరుగుదల ఉంది. ప్రయివేటు వినిమయంలో 0.7 శాతం తగ్గుదల నమోదయ్యింది. ప్రజల ఆదాయాలు, వ్యయాలు, పొదుపు అంశాలు బలమైన వృద్ధిని తెలియజేస్తాయి. కానీ.. ప్రజల ఆదాయాల్లో పెద్ద పెరుగుదల లేకపోగా.. ఖర్చులు అమాంతం పెరగడంతో పొదుపు స్థాయిలు తగ్గిపోయాయి. రోడ్లు, రైల్వేలు, రక్షణ రంగ తదితర మౌలిక రంగ వసతులు 5.2 శాతం పెరుగుదల ఉండొచ్చని ఇటీవలి మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రం అంచనా వేసింది. ఇది కూడా దేశీయ డిమాండ్‌లో తగ్గుదలను చూపిస్తోంది. గడిచిన జనవరిలో ఎనిమిది ప్రధాన మౌలిక రంగాల వృద్ధి 3.6 శాతానికి పరిమితమై.. 15 నెలల కనిష్ఠాన్ని తాకింది. రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, విద్యుత్తు తదితర రంగాల్లో పనితీరు పేలవంగా చోటు చేసుకుందని స్వయంగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణంకాల్లో తేలింది. దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఏకంగా 40.27 శాతం వాటా కలిగిన ఎనిమిది అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు పేలవ ప్రదర్శన కనబర్చుతుంటే.. మరోవైపు జిడిపి భారీగా పెరగడం బిజెపి సర్కార్ మాయాజాలాన్ని స్పష్టం చేస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబర్‌లో ఎఫ్‌డిఐల్లో ఏకంగా 13 శాతం పతనమై 32.03 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి.

# ఏఐతో బీపీఓ ఉద్యోగులకు అధిక ముప్పు




**ముంబయి:** జనరేటివ్ కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా బిజినెస్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్ (బీపీఓ) రంగంలో పనిచేసే ఉద్యోగులు అధికంగా ముప్పు ఎదుర్కోనున్నారని ఐటీ పరిశ్రమ సంఘం నాస్కామ్ ఛైర్మన్ రాజేశ్ నంబియార్ పేర్కొన్నారు.భారత టెక్ పరిశ్రమలో కీలకమైన సాఫ్ట్‌వేర్ సేవల విభాగం మాత్రం ఈ విషయంలో పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం కాగ్నిజెంట్ ఇండియాకు ఛైర్మన్, ఎండీగా నంబియార్ వ్యవహరిస్తున్నారు. పుణెలో ఒక సెమినార్‌లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏఐ ముప్పును గ్రహించి, 48.9 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4.06 లక్షల కోట్ల) విలువైన దేశీయ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (బీపీఎం) పరిశ్రమ త్వరగా తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. 250 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 20.75 లక్షల కోట్ల) విలువైన దేశీయ ఐటీ పరిశ్రమపైనా కొంతమేర ఏఐ ప్రభావం చూపొచ్చని పేర్కొన్నారు. 'తమ పనిలో ఏఐను వినియోగించలేని ఐటీ నిపుణులను.. ఏఐ వినియోగించే వారు భర్తీ చేసే ప్రమాదం ఉంద'ని నంబియార్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఖాతాదారుల అవసరాల కోసం ఏఐ ఆధారిత నైపుణ్యాలను తమ ఉద్యోగులకు కల్పించడానికి ఐటీ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. చివరకు మానవ సామర్థ్యాల్లో మాత్రమే తేడా ఉంటుందని, ప్రస్తుత వ్యవస్థతో ఏఐ సమీకృతమైనప్పుడు అసలైన మార్పులు వెలుగుచూస్తాయని నంబియార్ తెలిపారు. వైట్‌కాలర్ ఉద్యోగాలపైనే జనరేటివ్ ఏఐ ప్రభావం అధికంగా ఉంటుందని, కొత్త సాంకేతికతలకు మారాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. స్వల్పకాలంలో చూసుకుంటే మాత్రం జనరేటివ్ ఏఐ విషయంలో అధికంగా ఊహించుకుంటున్నామని పేర్కొన్నారు.

## మ్యాచ్ విన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్న శార్దూల్.. భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చేనా?




టీమిండియా సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ జాతీయ జట్టులో చోటు కోల్పోయినా దేశవాళీలలో మాత్రం నిలకడగా రాణిస్తున్నాడు. సోమవారం ముగిసిన రంజీ ట్రోఫీ సెమీఫైనల్‌లో భాగంగా తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ అదరగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై జట్టు.. 106 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన దశలో బ్యాటింగ్‌కు వచ్చిన శార్దూల్.. 88 బంతుల్లోనే సెంచరీ చేసి ముంబై భారీ స్కోరు సాధించేందుకు దోహదపడ్డాడు. బ్యాట్‌తో పాటు బంతితోనూ రాణించడంతో ముంబై విజయంలో అతడు కీలకపాత్ర పోషించాడు. ఇదే మ్యాచ్‌లో తమిళనాడు తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు పడగొట్టిన శార్దూల్.. రెండో ఇన్నింగ్స్‌లో అయితే నిప్పులు చెరిగాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో 10 ఓవర్లే వేసిన అతడు.. 4 మెయిడిన్లు వేసి 16 పరుగులే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. శార్దూల్ తీసిన వికెట్లలో సాయి సుదర్శన్, జగదీశన్ వంటి కీలక బ్యాటర్లు ఉండటం గమనార్హం. రంజీలలో భాగంగా ఈ ఏడాది ముంబై తరఫున ఐదు మ్యాచ్‌లు ఆడిన శార్దూల్.. 15 వికెట్లు పడగొట్టడం విశేషం.

**కమ్‌బ్యాక్ సాధ్యమేనా..?**

రంజీలలో రాణించడంతో శార్దూల్ జాతీయ జట్టులోకి కమ్‌బ్యాక్ ఇస్తాడా..? అంటే మాత్రం నో అనే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతానికి భారత జట్టు ఇంగ్లండ్‌తో ఐదో టెస్టు ముగిసిన తర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లేమీ ఆడదు. మార్చి 22 నుంచి మే చివరివారం వరకూ ఐపీఎల్ జరుగుతుండగా ఆ తర్వాత జూన్‌లో టీ20 వరల్డ్ కప్ మొదలుకానుంది. పొట్టి ప్రపంచకప్‌లో శార్దూల్ చోటు దక్కించుకోవడం అంటే ప్రస్తుతం టీమిండియాలో ఉన్న పోటీని చూస్తే అతిశయోక్తే అని చెప్పొచ్చు. కానీ ఆగస్టు %––% సెప్టెంబర్‌లో భారత్ మళ్లీ బంగ్లాదేశ్ సిరీస్‌తో టెస్టు సిరీస్‌లు మొదలుపెట్టనుంది. అప్పటివరకూ శార్దూల్ ఇదే ఊపు కొనసాగిస్తే జాతీయ జట్టులోకి వచ్చే అవకాశాలుంటాయి.

## ఎన్‌సీఏలో రాహుల్.. ఐపీఎల్ టైంకి ఫిట్‌నెస్ సాధిస్తాడా..?




భారత స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ త్వరలోనే పునరాగమనం చేయనున్నాడు. తొడ కండరాల గాయం కారణంగా ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైన రాహుల్ లండన్‌లో ట్రీట్మెంట్ తీసుకున్నాడు. అక్కడి నుంచి ఆదివారం భారత్ వచ్చేశాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఈ స్టార్ బ్యాటర్ పునరావసం పొందనున్నాడు. ఐపీఎల్ 17 సీజన్ వరకు అతడు ఫిట్‌నెస్ సాధించే చాన్స్ ఉందని సమాచారం. 'లండన్‌లో రాహుల్ నిపుణులైన వైద్యులతో చికిత్స చేయించుకున్నాడు. అతడు మార్చి 3వ తేదీన భారత్‌కు వచ్చాడు. బీసీసీఐ ఆధ్వర్యంలోని నేషనల్ క్రికెట్ అకాడమీలో రాహుల్ రిహాబిలిటేషన్‌లో ఉండనున్నాడు. ఎన్‌సీఏ అతడికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చే అవకాశముంది' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. నిరుడు సీజన్ మధ్యలోనే గాయపడిన రాహుల్ అనూహ్యంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. దాంతో, ఈసారైనా జట్టుతో తొందరగా కలవాలని లక్నో సూపర్ జెయింట్స్ మేనేజ్‌మెంట్, అభిమానులు కోరుకుంటున్నారు. మార్చి 24న లక్నో జట్టు రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఇంగ్లండ్‌తో హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టు అనంతరం గాయం కారణంగా రాహుల్ వైజాగ్ మ్యాచ్‌కు దూరయ్యాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో పునరావాసం పొందాడు. దీంతో మిగిలిన మూడు టెస్టుల కోసం సెలెక్షన్ కమిటీ రాహుల్‌ను ఎంపిక చేసింది. అయితే.. రాజ్‌కోట్ టెస్టుకు రెండు రోజుల ముందు.. రాహుల్ 90 శాతం మాత్రమే కోలుకోవడంతో అతడిని తప్పించామని బీసీసీఐ వెల్లడించింది.

## స్పోర్ట్స్

## సెమీస్‌లో చేతులెత్తేసిన తమిళనాడు.. 48వ సారి ఫైనల్ చేరిన ముంబై




దేశవాళీలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రంజీ ట్రోఫీలో ముంబై మరోసారి ఛాంపియన్ ఆటతో ఫైనల్‌కు దూసుకొచ్చింది. లీగ్ స్టేజ్‌తో పాటు క్వార్టర్స్‌లో నిలకడగా ఆడిన తమిళనాడు సెమీస్‌లోనే నిష్క్రమించింది. మూడు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో తమిళనాడును బ్యాటింగ్ నిండా ముంచింది. తొలి ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే ఆలౌట్ అయిన సాయికిషోర్ నేతృత్వంలోని తమిళనాడు.. ముంబైకి ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 378 రన్స్ సమర్పించింది. దీంతో ఆ జట్టు 232 పరుగుల లోటుతో సెకండ్ ఇన్నింగ్స్ ఆరంభించింది. ఈ క్రమంలో తమిళనాడు.. 162 పరుగులకే చిత్తై 70 పరుగుల తేడాతో ఓటమి మూటగట్టుకుంది. ఆట రెండో రోజు ముంబై ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ సెంచరీ (109)కి తోడు తనుష్ కొటియాన్ (89) రాణించడంతో ముంబై 378 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన తమిళనాడును శార్దూల్, అవస్తి, ములాని ఆటాడుకున్నారు. మూడో ఓవర్లోనే తమిళ ఓపెనర్ జగదీషన్‌ను ఠాకూర్ డకౌట్ చేశాడు. తన మరుసటి ఓవర్లో ఠాకూర్.. సాయి సుదర్శన్ (5) ను పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత అవస్తి, కొటియాన్‌లు తమిళనాడు పనిపట్టారు. బాబా ఇంద్రజిత్ (70) ఒక్కడే నిలబడ్డాడు. విజయ్ శంకర్ (24)తో పాటు కెప్టెన్ సాయి కిషోర్ (21) లు విఫలమయ్యారు. తమిళనాడు ఆఖరి వరుస బ్యాటర్లను ములాని దెబ్బతీశాడు. చివరి నాలుగు వికెట్లు అతడి ఖాతాలోకే వెళ్లాయి. రంజీలలో ముంబైకి ఇది 48వ ఫైనల్ కావడం గమనార్హం. ఇందులో ఆ జట్టు ఏకంగా 41 సార్లు ట్రోఫీ నెగ్గింది. ఇక ఫైనల్‌లో భాగంగా ప్రస్తుతం విదర్భ – మధ్యప్రదేశ్ మధ్య జరుగుతున్న తొలి సెమీస్‌లో విజేతతో ఆ జట్టు తుదిపోరు ఆడనుంది.



## 8న బ్రహ్మా రాక్షసుడిని చూస్తారు

హీరో గోపీచంద్ నటించిన తాజా యాక్షన్ ఎంటర్టైనర్ 'భీమా'. ఈ సినిమాకి ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లా నటించారు. టీజర్, ట్రైలర్, పాటలు ఇలా సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈనెల 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హన్మకొండ వరంగల్లో మ్యాసీవ్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య ఈ వేడుకకు అతిథులుగా హాజరయ్యారు. భారీ సంఖ్యలో అభిమానులు, ప్రేక్షకులు మధ్య ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్గా జరిగింది. హీరో గోపీచంద్ మాట్లాడుతూ, 'ఈ సినిమా మొదలు కావడానికి కారణం మా కో ప్రొడ్యూసర్ శ్రీధర్. ఆయనే హర్షని పరిచయం చేశారు. సినిమా అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. ప్రతి సీన్ చాలా బావుంటుంది. నేను సాధారణంగా ఇలా చెప్పను.. కానీ ఈ సినిమా కేక పుట్టిస్తుంది. అందులో సందేహం లేదు. ఇంత బాగా సపోర్ట్ చేసిన నిర్మాత రాధామోహన్కి ధన్యవాదాలు. సినిమా ఇంత బాగా రావడానికి కారణం ఆయనే. చాలా గ్రాండ్గా నిర్మించారు. మా మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. వేరే లెవల్లో కొట్టాడు. రామ్ లక్ష్మణ్, వెంకట్, రవి వర్మ చాలా ఎక్స్ట్రార్డినరీ ఫైట్ సీక్వెన్స్ ఇచ్చారు. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఫైట్స్ గొప్పగా అలరిస్తాయి. అజ్జు చాలా పవర్ ఫుల్ డైలాగ్స్ రాశాడు. తను చాలా మంచి రైటర్ అవుతాడు' అని అన్నారు. 'భీమా' పేరు వింటేనే పవర్ మాస్ ఎనర్జీ.



## రజినీకాంత్ సినిమాలో రానా..

తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి %ఎఖ్ఖఅఖ్ఖఅ%. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వంలో తలైవా 170గా వస్తున్న ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తున్నారు. అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను షేర్ చేసుకున్నాడు రానా. హైదరాబాద్‌లో షూటింగ్ కొనసాగుతుండగా.. సెట్స్‌లో జాయిన్ అయ్యాడు రానా. సెట్స్‌లో చేరే ముందు సెల్ఫీ దిగి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. షూటింగ్‌లో మొదటి రోజు..ఫైర్ అంటూ షేర్ చేసిన ఈ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. Vettaiyan టైటిల్ టీజర్‌ను విడుదల చేయగా.. బుక్ రీడింగ్ తర్వాత చేతిలో స్టిక్ పట్టుకొని.. స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న రజినీకాంత్ విజువల్స్ అభిమానులకు విజువల్ ట్రీట్ అందిస్తున్నాయి. ఏడు పదుల వయస్సులోనూ అదే స్టైల్.. అదే స్టైల్ మ్యానరిజాన్ని చూపిస్తూ ఏ మాత్రం తగ్గేదే లే అంటూ ఔరా అనిపిస్తున్నాడు తలైవా.

## 22 ఏళ్ళ తర్వాత కలుసుకున్న 'మన్మథుడు' జోడి



టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున సినిమాలలో లవ్ – కామెడీ ఫన్ ఎంటర్‌టైనర్ అంటే ముందు గుర్తొచ్చేది మన్మథుడు చిత్రం. త్రివిక్రమ్ మాటలు కే.విజయభాస్కర్ దర్శకత్వంలో 2002 డిసెంబర్ 20న వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. సోనాలి బింద్రే, అన్షు సగ్గర్ ఈ సినిమాలో హీరోయిన్‌లుగా నటించారు. అయితే ఈ చిత్రం ద్వారా తెలుగు పరిచయమైంది హీరోయిన్ అన్షు సగ్గర్. మహి అనే పాత్రలో అమాయకంగా కనిపిస్తూనే క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంది. కనిపించేది కాసేపే అయినా కథ మొత్తం ఈ అమ్మడి పాత్ర చుట్టూనే తిరుగుతుంది.ఈ మూవీ తర్వాత అన్షు.. ప్రభాస్ నటించిన 'రాఘవేంద్ర' మూవీలో కూడా హీరోయిన్ గా నటించింది. అయితే వరుసగా రెండు సినిమాల్లో సెకండ్ హీరోయిన్ క్యారెక్టర్ రావడం, ఆ హీరోయిన్ చనిపోవడం వంటివి ఉండడంతో సినిమాలను వదిలేసి ఇంగ్లండ్‌లో సెటిల్ అయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ భామ నాగార్జునను కలుసుకుంది. ఈ సందర్భంగా నాగార్జునపై స్పెషల్ పోస్ట్ పెట్టింది. "రెండు దశాబ్దాల క్రితం మన్మథుడు సినిమాలో నాగార్జున సర్‌తో నటించాను. మళ్లీ ఇన్నేండ్ల తర్వాత ఆయన్ని కలవడం చాలా ఆనందంగా ఉంది, ఆయనలోని మంచితనం, ఉదరత్వం ఇంకా ఇనుమడించాయి. కొన్ని జ్ఞాపకాలు కాలాన్ని మరిపిస్తాయి." అంటూ అన్షు రాసుకోచ్చింది.



## ప్రయోగాలతో డేంజర్ జోన్‌లోకి కెరీర్!

కొందరు హీరోలకు ఎక్స్‌పర్మెంట్స్ పెద్దగా వర్కవుట్ అవ్వవు. కానీ వాళ్లు మాత్రం ప్రయోగాలు చేయడం ఆపరు. అందులో వరుణ్ తేజ్ అందరికంటే ముందుంటాడు.కెరీర్ మొదటి నుంచి కూడా వరుణ్ తేజ్ చూపులన్నీ ప్రయోగాలపైనే ఉంటాయి. విభిన్నమైన కథలు చేయడంలో ఎప్పుడూ ముందే ఉంటాడు ఈ హీరో. మెగా కుటుంబం నుంచి వచ్చినా కూడా ఎందుకో మరి వాళ్ల రూట్‌లో కాకుండా కొత్త దారిలో వెళ్తున్నాడు వరుణ్ తేజ్. దానివల్లే ఇంకా మాస్ ఇమేజ్‌కు దూరంగా ఉన్నాడు ఈ హీరో. కమర్షియల్ సినిమాలు చేసినప్పుడు వరుణ్ తేజ్‌కు మంచి హిట్స్ వచ్చాయి.. పైగా కలెక్షన్స్ కూడా బాగానే వచ్చాయి. అలా కాకుండా ఆయన ప్రయోగాల బాట పట్టిన ప్రతిసారి ఫలితం దారుణంగానే ఉంది. ఇప్పుడు ఆపరేషన్ వాలంటైన్ కూడా అదే పరిస్థితి. శక్తి ప్రతాప్ సింగ్ తెరకెక్కించిన ఈ సినిమాకు మంచి టాక్ వచ్చింది కానీ కలెక్షన్లు మాత్రం ఊహించినంతగా లేవు. తొలిరోజు అయితే మరీ దారుణంగా 2 కోట్ల ఓపెనింగ్ మాత్రమే వచ్చింది. మరోవైపు వరుణ్ తేజ్ ప్రయోగాలు కాకుండా కమర్షియల్ సినిమాలు చేసినపుడు ఓపెనింగ్స్ అదిరిపోయాయి. ఆరేళ్ల కింద తొలిప్రేమ సినిమాకు మొదటి రోజు 10 కోట్ల గ్రాస్ వచ్చింది.. దాని తర్వాత గద్దలకొండ గణేష్ సినిమాకు ఫస్ట్ డే 11 కోట్ల గ్రాస్ వచ్చింది. మిస్టర్ సినిమాకు కూడా 5 కోట్లకు పైగా గ్రాస్ వచ్చింది. కానీ అంతరిక్షం, కంచె, గాంఢీవదారి అర్జున, గని లాంటి సినిమాలు మాత్రం దారుణమైన ఓపెనింగ్స్ తీసుకొచ్చాయి. ఫుల్ రన్‌లోనూ వీటి పరిస్థితి మారలేదు. ఇప్పుడు ఆపరేషన్ వాలంటైన్ కూడా గత సినిమాల కంటే తక్కువ ఓపెనింగ్స్ తీసుకొచ్చింది. మూడు రోజుల తర్వాత కనీసం 10 కోట్ల షేర్ అయినా వసూలు చేస్తుందా అనే అనుమానాలు ఉన్నాయిప్పుడు.



## పెళ్లి రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టిన రెజినా!

హీరోయిన్ రెజీనా త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం టాలీవుడ్ లో రెజీనా బీజీగా ఉండేవారు. అయితే ఆ తర్వాత ఆమెకు డిమాండ్ తగ్గడంతో వెబ్ సిరీస్ ల్లో చేయడం ప్రారంభించారు.వెబ్ సిరీస్ ల్లో రెజీనా బిజీగా మారిపోయారు. ఇప్పుడు ఆమెకు మళ్లీ సినిమా అవకాశాలు వస్తున్నాయి. చిన్న చిన్నసినిమాల్లో చేయడానికి ఆమెకు భారీగా ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ బ్యూటీపెళ్లి ఎప్పుడు చేసుకుంటుందా.. అని చాలా మంది ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు.రెజీనాపై అప్పట్లో పలు ఊహాగానాలు వచ్చియ. ఆమె సందీప్ కిషన్ తో ప్రేముల ఉన్నట్లు వార్తలు వచ్చాయి. సందీప్ కిషన్పెళ్లి చేసుకోబోతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. అయితే దీనిపై సందీప్ కిషన్ స్పందించారు. తమ మధ్య ఎలాంటి రిలేషన్ లేదని చెప్పారు. దీంతో అప్పుడు వచ్చి రూమర్స్ కు తెర పడింది. ఆ తర్వాత రెజీన్ సాయి ధర్ తేజ్ ను పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ అవి కూడా రూమర్స్ అనే తేలిపోయింది.కొద్ది రోజుల క్రితం రెజీనా తమిళ స్టార్ హీతో తో రిలేషన్ లో ఉందని ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఇది కూడా వట్టే పుకారేనని తెలిసింది. ఈ రూమర్స్ పై రెజీనా ఎప్పుడు కూడా స్పందించలేదు. కానీ తాజాగా ఆమె వివాహ బంధంలోకి అడుగు పెట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఓ వ్యాపారవేత్తను రెజీనా పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇరు కుటుంబాలు వీరి పెళ్లికి ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com